# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ జనం శ్రేయస్సే మా బాధ్యత

సంపుటి : 01 సంచిక : 254, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం -12 - జనవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## 11 రోజుల ముందుగానే
## అయోధ్య బాలరాముడి ప్రాణప్రతిష్ఠ వార్షిక ఉత్సవాలు..



న్యూఢిల్లీ : : కోట్లాది మంది హిందువుల విశ్వాసం.. రామ భక్తుల శతాబ్దాల కల నెరవేరిన సంఘటన అది.. గతేడాది జనవరి 22న ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో రామ మందిర ప్రతిష్ఠ జరిగిన రోజు.. దివ్య రామ మందిరంలో బాల రాముడు కొలువుదీరిన ఆ శుభ తరుణం.. ఇప్పుడు మొదటి వార్షికోత్సవం పూర్తి చేసుకోనుంది. ఈ సందర్భంగా మూడు రోజుల పాటు ఘనంగా ఉత్సవాలు నిర్వహించేందుకు యోగి సర్కార్ నిశ్చయించింది. అంగరంగ వైభవంగా బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని మిగతా..2లో

## వచ్చే రెండేళ్లలో 50 అమృత్ భారత్
## రైళ్ల తయారీ: మంత్రి అశ్విని వైష్ణవ్




న్యూఢిల్లీ : వచ్చే రెండేళ్లలో ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసీఎఫ్)లో 50 అమృత్ భారత్ రైళ్లను తయారు చేయనున్నట్లు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ శుక్రవారం తెలిపారు. అమృత్‌భారత్ వెర్షన్ 2.0 రైళ్లలో కొత్తగా 12 రకాల మార్పులు చేపట్టినట్లు తెలిపారు. దీని నిర్మాణ సమయంలో పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని చేపడుతున్నట్లు చెప్పారు.ఉంచుకుంటారు. ఈ మేరకు చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ సుబ్బారావుతో కలిసి మిగతా..2లో

## దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిపై
## హైడ్రా కమిషనర్ కీలక వ్యాఖ్యలు



- నాలుగు నెలల్లో ఈ చెరువు ఎఫ్‌టీఎల్‌తో పాటు బఫర్ జోన్‌ను ఫిక్స్ చేస్తామన్న రంగనాథ్
- ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా శాశ్వత పరిష్కారం చూపుతామని వెల్లడి
- శాస్త్రీయ పద్ధతుల్లో అధ్యయనం చేశాక తుది నివేదికను రూపొందిస్తామని వెల్లడి

## కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి ఈ నెలాఖరులోగా శంకుస్థాపన జరగాలి: రేవంత్ రెడ్డి



- గోషామహల్ లో కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం
- 50 ఏళ్ల అవసరాలకు తగ్గట్టుగా నిర్మాణం జరగాలన్న రేవంత్ రెడ్డి
- ఆసుపత్రికి నలువైపులా రహదారులు ఉండాలని సూచన

## ప్రపంచస్థాయిలో ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టు
# గ్రీన్కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ. 30 వేల కోట్లు పెట్టుబడి పెట్టారు

### ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్






కర్నూలు: ప్రపంచస్థాయిలో ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టు గ్రీన్కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.. శనివారం కర్నూలు జిల్లా పర్యటన లో భాగంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఓర్వకల్లు మండలం గని సమీపంలో ఉన్న సోలార్ పార్క్, గ్రీన్కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ ను హెలికాప్టర్ లో ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు.. అనంతరం గ్రీన్కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ లోని హెలిప్యాడ్ కు చేరుకుని పరిశీలించారు.. అప్పర్ రిజర్వాయర్, అప్పర్ ఇన్ టేక్ పాయింట్, ప్రాజెక్ట్ సైట్,పవర్ హౌస్ తదితర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు.. ప్రాజెక్ట్ పనితీరు, రెన్యూవబుల్ ఎనర్జీ ఉత్పత్తి గురించి కంపెనీ యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిప్యూటీ సిఎం పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టులలో గ్రీన్ కో కంపెనీ కి చాలా ప్రతిష్టాత్మకమైన పేరు ఉందన్నారు....ఈ కంపెనీ ఇప్పటివరకు భారతదేశంలో లక్షన్నర కోట్లు పెట్టుబడి పెట్టారన్నారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ. 30 వేల కోట్లు పెట్టుబడి పెట్టారన్నారు.. ఇవి కాకుండా అదనంగా మరో రూ. 20 వేల కోట్లు పెట్టుబడులు పెట్టబోతున్నారన్నారు.. 12,000 మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు కల్పించారని, పరోక్షంగా 50 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు... పిన్నాపురం ప్రాజెక్ట్ కు ఇప్పటివరకు రూ. 12 వేల కోట్లు పెట్టుబడి పెట్టారన్నారు.. అదనంగా మరో రూ.10 కోట్లు పెట్టుబడి పెట్టనున్నారన్నారు... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత రెండు దశాబ్దాలుగా మిగతా..2లో

## సంక్రాంతి ప్రయాణికుల చేరవేతపై సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు



- తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి
- సొంతూళ్లకు పయనమవుతున్న ప్రజలు
- అవసరమైతే ప్రైవేటు విద్యాసంస్థల బస్సులను ఉపయోగించుకోవాలన్న సీఎం
- ప్రయాణికుల రద్దీ ఉండే రూట్లలో ప్రైవేటు స్కూళ్లు, కాలేజీ బస్సులు తిప్పాలని సూచన

## గ్రామ వార్డు సచివాలయాల మీద
# సమీక్ష చేసిన చంద్రబాబు

- మూడు కేటగిరీలుగా సచివాలయాల విభజన...బాబు కీలక నిర్ణయం
- రాష్ట్రంలో ప్రస్తుతం 11వేల 162 గ్రామ సచివాలయాలు అలాగే, 3 వేల 842 వార్డు సచివాలయాలు ఉన్నాయి
- టోటల్ గా కీలక మార్పులు చేయడానికి అధికార టీడీపీ కూటమి ప్రభుత్వం సిద్ధమైంది
- ఇక వర్క్ లేక ఉన్న వారు చాలా చోట్ల ఉంటే వర్క్ లోడ్ పెరిగి అవస్థలు
- ఈ విధంగా మొత్తం 15,004 గ్రామ వార్డు సచివాలయాలని రేషనలైజేషన్ విధానంలో ఒక దారిని తెస్తున్నారు



*2500 నుంచి 3500 మంది జనాభా కలిగిన ప్రాంతంలో ఏడుగురు సిబ్బందితో 5,388 గ్రామ, వార్డు సచివాలయాలు ఉంటాయి. 3500 పైగా జనాభా కలిగిన ప్రాంతంలో 8 మంది సిబ్బందితో 6054 గ్రామ, వార్డు సచివాలయాలు ఉంటాయని అంటున్నారు. ఈ విధంగా మొత్తం 15,004 గ్రామ వార్డు సచివాలయాలని రేషనలైజేషన్ విధానంలో ఒక దారిని తెస్తున్నారు.*

అమరావతి : గ్రామ వార్డు సచివాలయాల వ్యవస్థ వైసీపీ హయాంలో 2019 అక్టోబర్ 2 నుంచి ఏర్పాటు అయింది. ఇప్పటికి ఐదున్నరేళ్ల గా పనిచేస్తోంది. రాష్ట్రంలో ప్రస్తుతం 11వేల 162 గ్రామ సచివాలయాలు అలాగే, 3 వేల 842 వార్డు సచివాలయాలు ఉన్నాయి. ఈ రెండింటిలో కలుపుకుని లక్షా 27 వేల 175 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. / అయితే సచివాలయాలను ఏర్పాటు

## చంద్రబాబు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం పోలవరం ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తాం: నిమ్మల రామానాయుడు



- పోలవరం గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదన్న నిమ్మల
- పోలవరం ప్రాజెక్ట్ ను వైసీపీ ప్రభుత్వం 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లిందని విమర్శ
- డయాఫ్రమ్ వాల్ ను ధ్వంసం చేసిందని మండిపాటు

అమరావతి : పోలవరం ప్రాజెక్ట్ ను రాజీవ్ ప్రతాప్ రూఢీ నేతృత్వంలోని 30 మంది పార్లమెంటరీ కమిటీ సభ్యుల బృందం నేడు సందర్శించింది. వారితో పాటు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కూడా ఉన్నారు.

## తెలంగాణ మిర్చి ధరలు ఎలా ఉన్నాయో తెలుసా..?



హైదరాబాద్: రెండేళ్ల క్రితం ఓరుగల్లు మిర్చి చరిత్ర ఖండంతరాలు దాటింది. పసిడి ధరలు క్రాస్ చేసి రికార్డు స్థాయి ధరలు పలకడంతో మిర్చి రైతులు పండగ చేసుకున్నారు. అది గతం.. ఇప్పుడు సీన్ మారింది.. ఎర్ర బంగారం రైతులు తెల్లబోతున్నారు.. అమాంతం తగ్గిన మిర్చి ధరలను చూసి దిగులు చెందుతున్నారు. ఓరుగల్లు మిర్చి అంటేనే సంథింగ్ స్పెషల్.. మిర్చి సాగులో రైతులు పోటీపడుతున్నారు.. కానీ పంట చేతికి వచ్చే సమయానికి అన్నదాతకు మాత్రం ఊహించని షాక్ తగిలింది.. మిర్చి ధరలు ఒక్కసారిగా నేల చూపులు చూస్తున్నాయి.. ధరలు డమాల్ అనడంతో రైతులు దిగులుతో తలలు పట్టుకున్నారు.. ఉత్తర తెలంగాణ లోని మిగతా..2లో

## ఇంత భారీ ప్రాజెక్టు నిర్మిస్తున్నారంటే చాలా ఆనందంగా ఉంది: పవన్ కళ్యాణ్



- మొత్తం 2,800 ఎకరాల్లో ఈ ప్రాజెక్టు ఇటువంటి సమీకృత ప్రాజెక్టు దేశంలో మరెక్కడా లేదని వెల్లడి
- కర్నూలు జిల్లా ఓర్వకల్లులో గ్రీన్ కో సోలార్ పార్క్
- ప్రాజెక్టును సందర్శించిన పవన్ కళ్యాణ్
- తొలుత ఏరియల్ వ్యూ... తర్వాత రోడ్డు మార్గం ద్వారా పరిశీలన
- గ్రీన్ కో సోలార్ పవర్ కంపెనీ ద్వారా లక్షల మందికి ఉపాధి లభిస్తుందని పవన్ కళ్యాణ్

అమరావతి : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేడు కర్నూలు జిల్లా ఓర్వకల్లులో పర్యటించారు. ఇక్కడి గ్రీన్ కో సోలార్ పార్క్ ను ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. సోలార్ పార్క్, పంప్డ్ స్టోరేజి ప్రాజెక్టు సైట్ లను హెలికాప్టర్ ద్వారా పరిశీలించారు. ఏరియల్ వ్యూ అనంతరం రోడ్డు మార్గంలో ప్రాజెక్టును సందర్శించారు. మిగతా..2లో



## (ఆ భూములకు) రైతుభరోసా ఉండదు: పొంగులేటి



- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంత్రి పొంగులేటి ఇళ్ల పటాలు పంపిణీ
- ఎవరూ అభద్రతకు లోనుకావద్దని, అన్ని ప్రభుత్వ పథకాలు వస్తాయని స్పష్టం

## త్వరలో వాట్సప్ ద్వారా ప్రభుత్వ సేవలు: ఏపీ సీఎస్ విజయానంద్




- ఆర్టీజీఎస్ కేంద్రాన్ని సందర్శించిన సీఎస్ విజయానంద్
- ప్రభుత్వ శాఖలకు ఆర్టీజీఎస్ సాంకేతిక సహకారం
- సీఎం ఆశయాలకనుగుణంగా పనిచేయాలన్న సీఎస్ విజయానంద్

అమరావతి : వాట్సప్ ద్వారా త్వరలో 150 రకాల పౌర సేవలు అందుబాటులోకి రానున్నాయని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ తెలిపారు. సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) కేంద్రాన్ని మిగతా..2లో

## 11 రోజుల ముందుగానే

# అయోధ్య బాలరాముడి ప్రాణప్రతిష్ఠ వార్షిక ఉత్సవాలు..

మొదటి పేజి తరువాయి

నిర్వహించిన శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్.. ఇప్పుడు ఈ వార్షికోత్సవాలను కూడా అంతే ఎత్తున నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమాన్ని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ చేతుల మీదుగా ప్రారంభించి..రాంలాలకు మహాభిషేకం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఋషులు, సాధువులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. మూడు రోజుల పాటు అంటే, జనవరి 11నుండి 13 వరకు జరిగే ఈ మహా క్రతువు కోసం ఆలయ ట్రస్టు, జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. ఇందులో భాగంగా సంగీత, కళా ప్రపంచంలోని ప్రముఖులు కూడా పాల్గొంటారు. అయితే, జనవరి 22న రామ లల్లా మూర్తి ప్రాణ ప్రతిష్ట జరిగింది. ఆశ్చర్యకరంగా, ప్రాణ ప్రతిష్ట వార్షికోత్సవాన్ని మాత్రం జనవరి 11న రామమందిరంలో జరిపిస్తున్నారు. దీనికి కారణంరం.. కూడా ఉందంటున్నారు వేద పండితులు, జ్యోతిష్యులు. ఆ ప్రకాగతేడాది పుష్య (పౌష) శుక్ల ద్వాదశి నాడు అయోధ్యలో శ్రీ రామలల్లా విగ్రహ ప్రతిష్ఠ జరిగింది. ఆ శుభదినాన్ని 'ప్రతిష్ఠ ద్వాదశి'గా జరుపుకోవాలని రామజన్మభూమి ట్రస్టు పిలుపునిచ్చింది. ఈ సంవత్సరం (2025) జనవరి 11న పుష్య శుక్ల ద్వాదశి. అలా ఈరోజు ప్రాణప్రతిష్ట వార్షికోత్సవాలు వేడుకగా నిర్వహిస్తున్నారు.

## దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిపై హైడ్రా కమిషనర్ కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

కోచ్ ఫ్యాక్టరీని సందర్శించారు. అమృత్ భారత్ రైళ్లతో పాటు, వందేభారత్ 2.0 స్లీపర్ రైళ్ల తయారీని పరిశీలించారు. అలాగే తమిళనాడు ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవ చేయాలని అన్నారు. కేంద్రం, ఆయన మంత్రిత్వ శాఖ ప్రజల సంక్షేమం కోసం చర్యలు తీసుకోవడానికి కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. కాగా, అమృత్ భారత్ మొదటి ఎడిషన్‌ను 2024 జనవరిలో ప్రధాని మోదీ ప్రారంభించారు. అమృత్ భారత్ రెండో ఎడిషన్ రైళ్లను ఇక్కడ తయారు చేయడం చాలా ఆనందంగా ఉందని, గత ఒక సంవత్సరం అనుభవం ఆధారంగా, అమృత్ భారత్ రెండవ ఎడిషన్‌లో అనేక రకాల మార్పు చేర్పులు చేస్తున్నట్లు చెప్పారు. సెమీ ఆటోమేటిక్ కప్లెట్స్, మాడ్యులర్ టాయిలెట్స్, ఎమర్జెన్సీ టాక్ బ్యాక్ ఫీచర్, ఎమర్జెన్సీ బ్రేక్ సిస్టమ్, వందే భారత్ రైళ్ల తరహాలో నిరంతరం వెలిగే లైట్లు, ఛార్జింగ్ పోర్టులతో పాటు బెర్తుల డిజైన్ కూడా మార్చినట్లు వెల్లడించారు. ప్యాంట్రీ కారును సమూలంగా మార్చినట్లు తెలిపారు. అయితే తక్కువ ఖర్చుతో దూర ప్రాంతాలకు వెళ్లే వారికి మెరుగైన ప్రయాణ సౌకర్యాన్ని అందించడమే తమ లక్ష్యమని వెల్లడించారు. అమృత్ భారత్ రైళ్లలో చేపడుతున్న మార్పుల గురించి ఎక్స్‌లో ఖాతాలో ఓ పోస్టు కూడా చేశారు మంత్రి.

రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలి:

ఈ రైళ్ల నిర్మాణంలో తక్కువ ఆదాయం, దిగువ మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని చేపడుతున్నట్లు మంత్రి వైష్ణవ్ తెలిపారు. రాబోయే రెండేళ్లలో అమృత్ భారత్ రెండో ఎడిషన్‌కు చెందిన 50 రైళ్లను (ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో) తయారు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిపై

# హైడ్రా కమిషనర్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్ : త్వరలో దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ వివాదానికి తెరదించుతామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. ఆయన హైడ్రా కార్యాలయంలో దుర్గం చెరువు పరిసరవాసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నాలుగు నెలల్లో ఈ చెరువు ఎఫ్‌టీఎల్‌తో పాటు బఫర్ జోన్‌ను నిర్ధారిస్తామని చెప్పారు. ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా నాలుగు నెలల్లో శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లను నిర్ణయిస్తామన్నారు. ఎఫ్‌టీఎల్ నిర్ధారణ విషయంలో సంబంధిత ప్రభుత్వ శాఖలతో పాటు ఐఐటీ, బిట్స్ పిలానీ, జేఎన్‌టీయూ వంటి విద్యా సంస్థల ఇంజినీర్లను కూడా భాగస్వామ్యం చేస్తామన్నారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్, సర్వే ఆఫ్ ఇండియా, సర్వే ఆఫ్ తెలంగాణ, రెవెన్యూ, ఇరిగేషన్, జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ ఇలా అన్ని శాఖలను ఇందులో భాగస్వామ్యం చేసి సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు. శాటిలైట్ ఇమేజ్, సర్వే ఆఫ్ ఇండియా రికార్డులను శాస్త్రీయ పద్ధతుల్లో అధ్యయనం చేశాక తుది నివేదికను రూపొందిస్తామన్నారు. ఇదిలా ఉండగా, దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్‌కు సంబంధించి గతంలో హెచ్‌ఎండీఏ ఇచ్చిన ప్రిలిమినరీ నోటిఫికేషన్‌పై పరిసర ప్రాంతాల నివాసితుల అభ్యంతరాలను రంగనాథ్ పరిశీలించారు. ఆ తర్వాత వారి వాదనలను రికార్డ్ చేశారు. ఈ సమావేశంలో ఆరు కాలనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ మిర్చి ధరలు ఎలా ఉన్నాయో తెలుసా..?

మొదటి పేజి తరువాయి

పలు జిల్లాల నుండి వరంగల్ లోని ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు మిర్చి అమ్మకానికి తరలిస్తుంటారు.. ఆసియా ఖండంలోనే ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ అతిపెద్ద మిర్చి యార్డ్‌గా ప్రత్యేక గుర్తింపు ఉంది.. ఇక్కడికి దేశ విదేశీ వ్యాపారులు కూడా వచ్చి మిర్చి కొనుగోలు చేస్తుంటారు.. వ్యాపారుల మధ్య పోటీ నెలకొన్న సమయంలో మిర్చి ధరలకు అమాంతర రెక్కలు వచ్చాయి. కానీ ఇప్పుడు ఒక్కసారిగా మిర్చి ధరలు తగ్గిపోవడంతో రైతుల ఆందోళన చెందుతున్నారు.. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1లక్ష 70 వేల ఎకరాలకు పైగా మిర్చి సాగు జరుగుతుంది.. గత రెండేళ్లలో మిర్చి పంటకు ఆశించిన స్థాయిలో ధర లభించాయి.. 2022 సంవత్సరంలో ఓరుగల్లు మిర్చి ధర ప్రపంచ రికార్డు సృష్టించింది.. చపాట మిర్చి ధర ఏకంగా క్వింటాకు 96 వేల రూపాయలు ధరలు పలికి వరల్డ్ రికార్డు సృష్టించింది. మిర్చి సాగు, ఎగుమతుల్లో వరంగల్ మిర్చి రైతులకు ప్రత్యేకత ఉంది.. ఓరుగల్లు మిర్చి యమా ఘాటు గురు అంటుంటారు.. ఎలాంటి మిర్చికి ఇప్పుడు కనీస గిట్టుబాటు ధరలు లభించక రైతులు దిగులుతో తలలు పట్టుకుంటున్నారు. గత ఏడాది క్వింటా 24 వేల రూపాయల వరకు పలికిన తేజా రకం మిర్చికి ఇప్పుడు 15 వేలకు మించి ధర పలకడం లేదు.. 341 రకం మిర్చి ధర కూడా ఇదేవిధంగా నేల చూపులు చూస్తుంది.. క్వింటా 15,100 రూపాయలు మించి పలకడం లేదు దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మిర్చి ధర లేకపోవడంతో కోల్డ్ స్టోరేజ్ లు నిండుకున్నాయి.. ఇప్పటికే కోల్డ్ స్టోరేజీలు మొత్తం నిండుకొని ఉన్నాయి.. ఎనిమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు చుట్టూ ఉన్న 25 కోల్డ్ స్టోరేజీలో గత ఏడాది నుండి రైతులు మిర్చి స్టోరేజ్ చేసుకున్నారు.. మంచి మద్దతు ధర లబిస్తే మిర్చి అమ్ముకుందామని ఎదురు చూస్తున్నారు.. కానీ సరైన ధర రాకపోవడంతో కోల్డ్ స్టోరేజ్ లోనే మిర్చి మగ్గుతుంది.. ఈ ఏడాది మాత్రం రైతులకు ఎర్ర బంగారం ధర కంట్లో కారం కొట్టినట్లే అయింది.. అయితే అంతర్జాతీయ మార్కెట్లో మిర్చి కి డిమాండ్ తగ్గడమే ఈ దుస్థితికి కారణమని మార్కెటింగ్ అధికారులు అంటున్నారు.. పైగా ఇక్కడినుండే విదేశాలకు ఎగుమతి అయ్యే మిర్చిలో పెస్టిసైడ్స్ ఎక్కువగా వాడుతున్నారనే కారణంతో అక్కడి వ్యాపారాలు తిరస్కరిస్తున్నారని, అందువల్ల ధరలు తగ్గుతున్నాయని వ్యాపారులు, అధికారులు అంటున్నారు. మొత్తం మీద ఎర్రబంగారం రైతులకు ఈ ఏడాది గడ్డు కాలం తప్పేలా లేదు..

## (ఆ భూములకు) రైతుభరోసా ఉండదు: పొంగులేటి

హైదరాబాద్: రైతుభరోసా, ఇళ్లు ఇవ్వడంలేదని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. అలాంటివి నమ్మొద్దు అని, వ్యవసాయ యోగ్యమైన భూమి ఉన్నవారందరికీ రైతు భరోసా ఇస్తామని స్పష్టం చేశారు. రైతుభరోసాకు ఎకరాకు సంవత్సరానికి 12 వేలు ఇవ్వబోతున్నామన్నారు. తెలంగాణలో జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డులు అర్హులందరికీ అందిస్తామన్నారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంత్రి పొంగులేటి ఇళ్ల పటాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడారు. కొండలు, గుట్టలు, రియల్ ఎస్టేట్ భూములకు మాత్రమే రైతుబంధు ఉండదని స్పష్టం చేశారు. ఎవరూ అభద్రతకు లోనుకావద్దని, అన్ని ప్రభుత్వ పథకాలు వస్తాయని స్పష్టం చేశారు. ఈ నెల 26న మరో నాలుగు పథకాలు అమలు చేస్తామని, సంక్రాంతి పండుగ కానుకగా పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తున్నామని, గత ప్రభుత్వంలో కట్టకుండా వదిలేసిన ఇళ్లను కూడా నిర్మించి ఇస్తామని పొంగులేటి హామీ ఇచ్చారు. నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున కేటాయిస్తామని, నాలుగు విడతల్లో రూ.5లక్షల ఆర్థికసాయం అందిస్తామని, ఈ నెల నుంచే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ఉంటుందని పొంగులేటి పేర్కొన్నారు.

## త్వరలో వాట్సప్ ద్వారా ప్రభుత్వ సేవలు: ఏపీ సీఎస్ విజయానంద్

మొదటి పేజి తరువాయి

ఆయన శుక్రవారం సందర్శించారు. ప్రభుత్వంలో వివిధ శాఖలు తమ పనితీరు మెరుగుపరచుకోవడానికి వీలుగా ఆర్టీజీఎస్ సాంకేతిక సహకారాన్ని అందించాలని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా ఈ సంస్థ పనిచేసి మెరుగైన ఫలితాలను సాధించాలని సూచించారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో ప్రభుత్వ శాఖలో మెరుగైన ఫలితాలు రాబట్టడానికి అవకాశాలు అపారంగా ఉన్నాయన్నారు. ఇకపైన తానే ఆర్టీజీఎస్ కార్యకలాపాలను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తానని అన్నారు. పౌరులకు ప్రభుత్వ సేవలను పాలనను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబు వాట్సప్ గవర్నెన్స్‌ను తీసుకురావాలని సంకల్పించారన్నారు. వాట్సప్ గవర్నెన్స్‌కు సంబంధించి పనులు ఎంత మేరకు వచ్చాయని ఆయన ఆర్టీజీఎస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. దీనిపై ఆర్టీజీఎస్ సీఈఓ దినేష్ కుమార్ స్పందిస్తూ వాట్సప్ గవర్నెన్స్‌కు సంబంధించి అన్ని పనులు దాదాపుగా పూర్తి చేశామన్నారు. దానికి సంబంధించి డెమోను సీఎస్‌కు చూపించారు. 150 రకాల సేవలను ప్రజలకు దీని ద్వారా అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. దాంతో పాటు ప్రజలు తమ ఫిర్యాదులు కూడా వాట్సప్ గవర్నెన్స్ ద్వారా చేసే వీలు కల్పిస్తున్నామని చెప్పారు. వాట్సప్ గవర్నెన్స్ ప్రజలందరికీ సులభంగా అర్థమయ్యేలా ఇంగ్లిష్, తెలుగు రెండు భాషల్లో ఉండేలా చూడాలని సీఎస్ ఈ సందర్భంగా సూచించారు. ప్రభుత్వంలోని ప్రతి శాఖతోనూ ఆర్టీజీఎస్ సమన్వయం చేసుకోవాలని సీఎస్ ఆదేశించారు. ఆర్టీజీఎస్ వద్ద ఉన్న ఇన్నోవేషన్ టెక్నాలజీలను ఆయా శాఖలకు పంపి, ఆర్టీజీఎస్ నుంచి వారు ఇంకా ఏమి కావాలని కోరుకుంటున్నారో వారితో నేరుగా చర్చించి, ఆయా శాఖల అవసరాలకు అనుగుణంగా సాధ్యమైనంతమేర సాంకేతిక సహకారం అందివ్వాలని సూచించారు. ప్రభుత్వ శాఖల్లో లోపాలను ఎత్తి చూపడం కాకుండా వాటి పనితీరు మరింత మెరుగవ్వడానికి ఆర్టీజీఎస్ దోహదపడేలా తన సాంకేతిక సదుపాయాలను అందించాలన్నారు. ఆర్టీజీఎస్ నుంచి ప్రతి శాఖకు ఒక ప్రతినిధిని పంపి అక్కడి శాఖాధిపతి, అధికారులతో చర్చించి పౌరులకు అందిస్తున్న సేవలకు సంబంధించి ఆ శాఖ ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటికి సాంకేతిక పరిష్కారాలు కనుగొని ఆయా శాఖల పనితీరు మెరుగవ్వడానికి దోహదపడాలన్నారు. ఈ సమావేశంలో ఆర్టీజీఎస్ డిప్యూటీ సీఈఓ ఎం. మాధురి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ వార్డు సచివాలయాల మీద సమీక్ష చేసిన చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



ప్రతి సచివాలయంలో పది మంది ఉద్యోగులు తప్పనిసరిగా ఉండేలా రూపకల్పన చేశారు. కానీ ఆ విధంగా అయితే ఆచరణలో లేదు. కొన్ని చోట్ల కేవలం అయిదారుగురు మాత్రమే ఉంటే మరి కొన్ని చోట్ల పది మంది దాకా ఉన్నారు. ఇక వర్క్ లేక ఉన్న వారు చాలా చోట్ల ఉంటే వర్క్ లోడ్ పెరిగి అవస్థలు పడుతున్న వారు ఉన్నారు. వీటన్నింటికీ మించి మరో విషయం ఏంటి అంటే సచివాలయాలు మీద ఎవరి అజమాయిషీ ఉండాలి ఏమిటి అన్నది ఒక చర్చగనే ఉంటూ వస్తోంది. పైగా గ్రామీణ ప్రాంతాలలో అయితే పంచాయతీలకు సమాంతర వ్యవస్థగా వైసీపీ హయాంలో ఉంటూ వచ్చింది. ఇక పట్టణాల్లో మున్సిపాలిటీ రెవిన్యూ విభాగాల పనులు కొన్ని వీటికి కేటాయించడంతో ఒక అయోమయం ఏర్పడింది. ఇపుడు అలాంటివి అన్నీ సరిదిద్దుతూ మార్పుచేర్పులు చేయడానికి టోటల్ గా కీలక మార్పులు చేయడానికి అధికార టీడీపీ కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. గ్రామ వార్డు సచివాలయాల మీద సమీక్ష చేసిన చంద్రబాబు వాటిని పూర్తిగా విభజించాలని నిర్ణయించారు. అంతే కాదు మూడు కేటగిరీలుగా సచివాలయాల విభజన చేయాలని డిసైడ్ చేశారు. ఇక మీదట కనీసం 2500 మంది ప్రజానీకానికి ఒక గ్రామ, వార్డు సచివాలయం ఉండేలా చర్యలు చేపట్టనున్నారు. వైసీపీ అయితే ప్రతీ వేయి మందికి ఒక సచివాలయం అని డిజైన్ చేసింది. ఇక మల్టీపర్పస్ ఫంక్షనరీస్, టెక్నికల్ ఫంక్షనరీలుగా ఉద్యోగులను విభజించనున్నారు. అలాగే గ్రామాలలో అయితే టెక్నాలజీ ప్రమోషన్‌కు ఆస్పిరేషనల్ సెక్రటరీలు అని కొత్త పోస్టులను క్రియేట్ చేయనున్నారు. అంతే కాదు ప్రతీ 2500 మంది లోపు జనాభాకు ఇద్దరు మల్టీపర్పస్ ఫంక్షనరీస్ నలుగురు టెక్నికల్ ఫంక్షనరీస్ కలుపుతూ మొత్తంగా ఆరుగురిని సచివాలయంలో సిబ్బందిగా ఉంచుతారు. అదే విధంగా 2500 నుంచి 3500 మంది జనాభాకు ముగ్గురు మల్టీ పర్పస్ ఫంక్షనరీస్, నలుగురు టెక్నికల్ ఫంక్షనరీస్ కలిపి ఏడుగురు సిబ్బందిని ఉంచేలా చూస్తారు. ఇక 3501 నుంచి ఆపై జనాభాకు నలుగురు మల్టీ పర్పస్ ఫంక్షనరీస్, నలుగురు టెక్నికల్ ఫంక్షనరీస్ కలిపి అంటే ఎనిమిది మంది సిబ్బంది ఉంటారని చెబుతున్నారు. ఈ విధంగా రేషనలైజేషన్ చేస్తే కనుక 2500లోపు జనాభా కలిగిన ప్రాంతంలో ఆరుగురు సిబ్బందితో 3,562 గ్రామ, వార్డు సచివాలయాలు ఉంటాయి. 2500 నుంచి 3500 మంది జనాభా కలిగిన ప్రాంతంలో ఏడుగురు సిబ్బందితో 5,388 గ్రామ, వార్డు సచివాలయాలు ఉంటాయి. 3500 పైగా జనాభా కలిగిన ప్రాంతంలో 8 మంది సిబ్బందితో 6054 గ్రామ, వార్డు సచివాలయాలు ఉంటాయని అంటున్నారు. ఈ విధంగా మొత్తం 15,004 గ్రామ వార్డు సచివాలయాలని రేషనలైజేషన్ విధానంలో ఒక దారిని తెస్తున్నారు. దీని వల్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయని భావిస్తున్నారు.

## కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి ఈ నెలాఖరులోగా శంకుస్థాపన జరగాలి: రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం దిశగా తెలంగాణ ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. ఆసుపత్రి నిర్మాణంపై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించి శాఖల మధ్య భూ బదలాయింపు ప్రక్రియ, ఇతర పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ నెలాఖరులోగా కొత్త ఆసుపత్రికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలను తీసుకోవాలని చెప్పారు. ప్రతిపాదిత స్థలంలో ఉస్మానియా ఆసుపత్రి, ఇతర నిర్మాణాలకు సంబంధించి నమూనా మ్యాప్ ను సీఎంకు అధికారులు వివరించగా... అందులో మార్పులు, చేర్పులను రేవంత్ సూచించారు. 50 ఏళ్ల అవసరాలను అంచనా వేసి ఆసుపత్రిని నిర్మించాలని చెప్పారు. ఆసుపత్రికి నలువైపులా రహదారులు ఉండాలని, ఇతర జిల్లాల నుంచి వచ్చే ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా కనెక్టివిటీ రోడ్లు ఉండాలని అన్నారు. పార్కింగ్, మార్చురీ, ఇతర సదుపాయాలను అవసరమైనంత మేర కల్పించాలని చెప్పారు.

## చంద్రబాబు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం పోలవరం ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తాం: నిమ్మల రామానాయుడు

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా నిమ్మల మాట్లాడుతూ... పోలవరం ప్రాజెక్ట్ గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం పోలవరంను 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లిందని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో 18 నెలలు కష్టపడి డయాఫ్రమ్ వాల్ ను నిర్మిస్తే దాన్ని వైసీపీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని నిమ్మల మండిపడ్డారు. సీఎం చంద్రబాబు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఈ నెలలో డయాఫ్రమ్ వాల్ కాంక్రీట్ పనులు మొదలుపెడతామని... 2027 సెప్టెంబర్ కల్లా ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తామని తెలిపారు. 2017లో పోలవరం నిర్వాసితులకు చంద్రబాబు రూ. 800 కోట్ల పరిహారాన్ని అందించారని... ఇప్పుడు మరో రూ. 800 కోట్లకు పైగా నిధులను అందించారని చెప్పారు. వైసీపీ హయాంలో నిర్వాసితుల కాలనీల నిర్మాణం జరగలేదని... బిల్లుల చెల్లింపులు జరగలేదని దుయ్యబట్టారు.

## ఇంత భారీ ప్రాజెక్టు నిర్మిస్తున్నారంటే చాలా ఆనందంగా ఉంది: పవన్ కల్యాణ్

మొదటి పేజి తరువాయి



ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడుతూ, మొత్తం 2,800 ఎకరాల్లో ఈ ప్రాజెక్టు నిర్మిస్తున్నారని, ఇంత భారీ ప్రాజెక్టును మన రాష్ట్రంలో నిర్మిస్తున్నారంటే చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఇటువంటి సమీకృత ప్రాజెక్టు దేశంలో మరెక్కడా లేదని వెల్లడించారు. సోలార్ పవర్ రంగంలో గ్రీన్ కో కంపెనీకి అంతర్జాతీయస్థాయిలో మంచి పేరుందని తెలిపారు. గ్రీన్ కో మన దేశంలో లక్షన్నర కోట్ల రూపాయల పెట్టుబడి పెడుతోందని, అందులో భాగంగా మన రాష్ట్రంలో రూ.35 వేల కోట్ల పెట్టుబడి పెడుతోందని వివరించారు. గ్రీన్ కో సోలార్ పవర్ కంపెనీ ద్వారా లక్షల మందికి ఉపాధి లభిస్తుందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. కాగా, ఈ ప్రాజెక్టు భూమి విషయంలో రెవెన్యూ, అటవీశాఖ మధ్య చిన్న వివాదం ఏర్పడిందని తెలిపారు. ఈ వివాదాన్ని సామరస్య పూర్వకంగా పరిష్కరించాలని కేంద్రాన్ని కోరామని వెల్లడించారు. భవిష్యత్తులో గ్రీన్ కో సోలార్ పార్క్ ప్రాజెక్టు పర్యాటక కేంద్రం కానుందని పవన్ వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టుకు కేంద్రం కూడా తగిన సహకారం అందించాలని ఆశిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే రూ.12 వేల కోట్ల పెట్టుబడులు పెట్టిందని, ఈ ప్రాజెక్టు వల్ల జిల్లాకు, రాష్ట్రానికే కాదు... దేశానికి కూడా మంచి పేరొస్తుందని తెలిపారు. ఇక, సీఎస్ఆర్ నిధుల ద్వారా సంస్థ పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని కోరుతున్నానని అన్నారు. పాఠశాలలు, సేంద్రియ సాగు, గోవుల సంతతి పెంచేందుకు పాటుపడాలని పిలుపునిచ్చారు.

## సంక్రాంతి ప్రయాణికుల చేరవేతపై సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు



అమరావతి : సంక్రాంతి శోభతో తెలుగు వారి లోగిళ్లలో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి. ఎక్కడెక్కడో ఉన్న తెలుగు వారు సంక్రాంతి వేడుకల కోసం స్వస్థలాలకు వస్తున్నారు. ముఖ్యంగా, పొరుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు ఏపీకి తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే రూట్లలో ఆర్టీసీ బస్సులు సరిపోకపోతే... ప్రైవేటు పాఠశాలలు, ప్రైవేటు కళాశాలలకు చెందిన బస్సులను కూడా ఉపయోగించుకోవాలని స్పష్టం చేశారు. ప్రయాణికులను వారి స్వస్థలాలకు చేర్చేందుకు అన్ని వనరులను ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రైవేటు విద్యా సంస్థలకు చెందిన బస్సుల సాయంతో ప్రయాణికులను ప్రధాన పట్టణాల నుంచి పల్లెలకు పంపించే ఏర్పాట్లు చేయాలని నిర్దేశించారు. అయితే, ఫిట్ నెస్ ఉన్న బస్సుల్లోనే ప్రయాణికులను పంపించాలని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ బస్సులన్నీ ఆర్టీసీ ద్వారా నడిపి ప్రజలకు ప్రయాణ కష్టాలు లేకుండా చూడాలని పేర్కొన్నారు. చంద్రబాబు ఇవాళ మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన సూచన పట్ల ఆయన వెంటనే స్పందించి పైవిధంగా ఆదేశాలు జారీ చేశారు.

చంద్రబాబు చిట్ చాట్ లో ముఖ్యాంశాలు...

రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు... ఈసారి మరింత ఎక్కువ పండుగ సందడి కనిపిస్తోంది.,, పొరుగు రాష్ట్రాల నుంచి సొంత గ్రామాలకు వెళ్లే ప్రయాణికులకు రాష్ట్ర పరిధిలో అదనపు రవాణా సౌకర్యాలు తీసుకువస్తున్నాం.,,రోడ్ల మరమ్మతుల విషయంలో చాలా వరకు మార్పు తేగలిగాం.,వచ్చే నెలాఖరు నాటికి గుంతలు లేని రహదారుల పనులు పూర్తి చేస్తాం., దశల వారీగా అన్ని రహదారుల పనులు పూర్తి చేస్తాం... ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం కల్పిస్తాం.,రాష్ట్రంలో పెట్టుబడుల రాక ఉత్సాహాన్నిస్తోంది. గ్రీన్ ఎనర్జీలో రూ.1.85 లక్షల కోట్ల పెట్టుబడులు గొప్ప ముందడుగు. ఒక్క క్లీన్ ఎనర్జీలోనే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయి.,రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడంపై రాష్ట్రాన్ని మార్కెట్ చేసేందుకు దావోస్ పర్యటన ఉపయోగపడుతుంది.,, ప్రపంచ స్థాయి సంస్థలతో నెట్‌వర్క్ అవడం ద్వారా మన దగ్గర ఉన్న అవకాశాలను అందరికీ తెలిసేలా చేయవచ్చు... తద్వారా పెట్టుబడులకు అవకాశం.,గ్రీన్ ఎనర్జీ, బయో ఫ్యూయల్స్ రంగంలో ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్నాం.,, రానున్న రోజుల్లో రాష్ట్రంలో 5 వేల ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తాం., రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేస్తున్న బయో కంప్రెస్డ్ గ్యాస్ ద్వారా రైతులకు ఎకరానికి రూ.30 వేలు కౌలు లభిస్తుంది. తరువాత ఆ వ్యర్థాలు ఎరువులగానూ ఉపయోగపడుతాయి., కుప్పంలో ప్రతి ఇంటికీ పీఎం సూర్యఘర్ కార్యక్రమం చేపట్టాం. రాష్ట్రమంతటా దీన్ని విస్తరిస్తాం. ఎస్సీ, ఎస్టీలకు పూర్తి సబ్సిడీతో సూర్యఘర్ కార్యక్రమం చేపడతాం., ఇతర వర్గాల ప్రజలకు ప్రభుత్వ పెట్టుబడితోనే పథకం అమలుకు ఆలోచన చేస్తున్నాం. పెట్టుబడి తిరిగి వచ్చే వరకు ఆ విద్యుత్‌లో కొంత భాగాన్ని ప్రభుత్వం తీసుకుంటుంది. ?రెండు కిలోవాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తికి రూ.1.15 లక్షలు ఖర్చవుతుంది. ఇందులో కేంద్ర సబ్సిడీ పోగా మిగిలింది లబ్ధిదారులు భరించాలి.సోలార్‌తో ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను కొంత కాలం ప్రభుత్వానికి ఇవ్వడం ద్వారా 100 శాతం సబ్సిడీ వచ్చేలా ప్రణాళిక రచిస్తున్నాం.సోలార్ విద్యుత్‌తో ప్రతి ఒక్కరి ఇంట్లో ఆదాయం పొందే పైలట్ ప్రాజెక్టును ఇటీవల కుప్పంలో ప్రారంభించాం.ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీ స్వాపింగ్ విధానం ద్వారా ప్రతి ఒక్కరూ ఆదాయం పొందవచ్చు. ఇది సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ అవుతుంది. కుప్పంలో దీన్ని పైలట్‌గా చేపడుతున్నాం. గ్రామ, వార్డు సచివాలయాలను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటాం. మిగులు ఉద్యోగులను సంబంధిత శాఖలకు పంపుతాం ప్రజలకు సంబంధించిన డేటా ద్వారా వారికి నేరుగా సంక్షేమ కార్యక్రమాలు, జీవన ప్రమాణాలు పెంచే కార్యక్రమాలు చేపడతాం. ప్రతి ఇంటినీ జియోట్యాగ్ చేసి... ప్రతి వ్యక్తి, ప్రతి ఇల్లు యూనిట్‌గా కార్యక్రమాలు చేపడతాం. డ్రోన్, ఏఐ, ఐఓటి, సీసీ కెమారాలు, అధార్ వంటి వాటి ద్వారా ప్రభుత్వ సేవల్లో, ప్రజల జీవితాల్లో మార్పులు తెస్తాం. ప్రజల సమాచారాన్ని రియల్‌టైంలో మానిటరింగ్, అనాలసిస్ చేయడం ద్వారా పాలన మెరుగు అవుతుంది. వెల్త్, హెల్త్, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ మా విధానం. గతంలో చేపట్టిన హ్యాపీ సండే వంటి కార్యక్రమాలు మళ్లీ నిర్వహిస్తాం. హ్యాపీ సండే, కమ్యూనిటీ ఫ్రెండ్ షిప్ వంటి కార్యక్రమాలతో ప్రజల మధ్య అనుబంధాలు, స్నేహాలు పెంచుతాం. సెల్ ఫోన్లకు ప్రజలు బానిసల్లా మారిపోతున్నారు. లైఫ్ మరీ మెకానికల్‌గా అయిపోతుంది. మనం ఆనందంగా ఉండడంతో పాటు పక్కవాళ్లు కూడా ఆనందంగా ఉండాలి అందులో భాగమే పీ4. పీ4 విధానంపై కాన్సెప్ట్ పేపర్‌ను విడుదల చేస్తాం. ఉన్నతస్థానాల్లో ఉన్న వాళ్లు అట్టడుగున ఉన్న వాళ్లకు చేయూతనిచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తాం.

## ప్రపంచస్థాయిలో ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టు

# గ్రీన్కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్

మొదటి పేజి తరువాయి



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత రెండు దశాబ్దాలుగా ఐటీ, తర్వాత గ్రీన్ ఎనర్జీ పై దృష్టి పెట్టారన్నారు..2021 సంవత్సరంలో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు చాలా వేగవంతంగా ముందుకు వెళుతుందన్నారు.. ఈ ప్రాజెక్టు లో అటవీ శాఖకి సంబంధించి ఏవో ఉల్లంఘనలు జరిగాయని వార్తలు వచ్చిన నేపథ్యంలో ప్రాజెక్టును చూసేందుకు వచ్చానన్నారు .. ఉమ్మడి జిల్లాలో పిన్నాపురం ప్రాజెక్టు మొత్తం 2 వేల 800 ఎకరాలలో ఉందన్నారు.. ఇందులో కంపెనీ ప్రభుత్వం నుండి లేదా రైతుల నుండి 1700 ఎకరాల భూమిని కొనిందన్నారు... కేంద్రం అనుమతితో 365 హెక్టార్ల అటవీ భూమిని కంపెనీ కొనుగోలు చేసిందన్నారు..ఇందు కోసం కాంపెన్సేటరీ యాక్ట్ కింద 365 హెక్టార్ల భూమిని నెల్లూరు లో ఇవ్వడంతో పాటు అటవీ మొక్కల పెంపకానికి అదనంగా 36 కోట్ల రూపాయలను కూడా ఇచ్చారన్నారు.. ఈ ప్రాజెక్టు లో రెవెన్యూ, అటవీ శాఖ మధ్య 45 హెక్టార్ల భూమికి సంబంధించి కొంత వివాదం ఉందని, ఈ సమస్యను పరిష్కరించాలని కేంద్రం దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందన్నారు..ఇలాంటి సమీకృత ప్రాజెక్టు దేశంలో మరోచోట లేదని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు.. ఈ స్థాయిలో భారీ ప్రాజెక్టును నిర్మించడం చాలా గొప్ప విషయమని తెలిపారు..భవిష్యత్తులో ఈ ప్రాజెక్టు పర్యాటక కేంద్రంగా మారుతుందన్నారు.. .. ఈ ప్రాజెక్టు నిర్వహణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి స్థాయిలో సహకరిస్తాయని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు.. చిన్న చిన్న సమస్యలుంటే వాటిని పరిష్కరిస్తామని తెలిపారు..అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతామని తెలిపారు.. భారతదేశంలోనే ప్రధాన మంత్రి ప్రత్యేకించి వన్ నేషన్ – వన్ ఎనర్జీ" కాన్సెప్ట్ ద్వారా మన ఎనర్జీ అవసరాలను మనమే సమకూర్చుకునేలా చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో ఈ ప్రాజెక్టు ద్వారా వచ్చిన ఎనర్జీని విదేశాలకు కూడా విక్రయించి ఫారిన్ ఎక్స్ఛేంజ్ రెవెన్యూ వచ్చేందుకు అవకాశం ఉందన్నారు.. ఈ ప్రాజెక్టు కర్నూలు, నంద్యాల జిల్లాలకే కాక మొత్తం భారతదేశానికి పేరు తెచ్చే ప్రాజెక్టు అని పేర్కొన్నారు.. అదే విధంగా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ క్రింద గ్రామాల్లో ఆర్గానిక్ ఫార్మింగ్, పాలిటెక్నిక్, ఐటిఐ విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఆవుల సంతతి పెంచేలా గోకులాలు ఏర్పాటుచేయాలని, స్థానిక గ్రామాలకు సహకరించాలని, పాఠశాలకు కూడా అవసరమైన సదుపాయాలు కల్పించేలా చూడాలని గ్రీన్ కో యాజమాన్యాన్ని విజ్ఞప్తి చేశారు. రాళ్లు, రప్పలు ఉన్న స్థలంలో దేశం గర్వించదగ్గ సంస్థను ఏర్పాటు చేసి వేల మందికి ఉపాధి అవకాశాలు ఇవ్వడం జరిగిందని గ్రీన్ కో సంస్థ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారుగా 43 లక్షల ఇళ్లలో, నెలకు 200 యూనిట్ల వరకు ఇవ్వగలిగే సామర్థ్యం ఉందని, వ్యవసాయానికి సంబంధించి రాష్ట్రంలో 50 శాతం లోడ్ తీర్చగలదని,రాష్ట్రానికి అవసరమైన మూడవ వంతు ఎనర్జీని ఈ ప్రాజెక్టు తీర్చే అవకాశం ఉంటుందన్నారు. కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాలలో ప్రభుత్వ, అటవీ శాఖ భూములు చాలావరకు అన్యాక్రాంతం అయ్యాయని, వీటికి సంబంధించి అన్ని జిల్లాల్లో త్వరలోనే స్పెషల్ డ్రైవ్ పెట్టేందుకు చర్యలు చేపడతామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.. విలేకరుల సమావేశంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, గ్రీన్ కో సంస్థ ఎండి చలమలశెట్టి అనిల్ కుమార్, కర్నూలు జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, గ్రీన్ కో ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస రావు, సీఈవో కృష్ణ, నంద్యాల, కర్నూలు జిల్లాల డి ఎఫ్ ఓ లు పాల్గొన్నారు..



జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
ఆదివారం - 12-జనవరి-2025

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం- 1999-2000 బ్యాచ్ !!!






నార్పల / జనవరి 11 (జనం న్యూస్) : మండల కేంద్రంలో గల ప్రభుత్వ బాలుర పాఠశాల లో 1999-2000 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ ఆత్మీయ సమ్మేళనానికి పూర్వ విద్యార్థులు దాదాపుగా అందరూ హాజరవ్వడం విశేషం. పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి మూలకారకుడైన కలవాయి విశ్వనాథ్ రెడ్డిని పూర్వ విద్యార్థులందరూ కృతజ్ఞతలు తెలుపుతూ అభినందనలతో ముంచెత్తారు. సమావేశాన్ని హిందీ పాఠాలు బోధించిన బేగం మేడమ్ తో జ్యోతి ప్రజ్వలన చేపించే సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సమావేశానికి పాఠాలతో పాటు క్రమశిక్షణ నేర్పించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. గతంలో వారు చదువుకున్న సమయంలో చేసిన అల్లరిని, ఉపాధ్యాయులతో ఉన్న సంబంధాలను, తోటి స్నేహితులతో ఉన్న గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ సమావేశానికి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో పాటు సత్య, ప్రభుదాస్, చిల్లబండ్ల రాంబాబు, నాగేంద్ర భట్, మనోహర్ రెడ్డి, నారాయణ స్వామి, మల్లేశ్వరీ, తదితర పూర్వ విద్యార్థినీ, విద్యార్థులుపాల్గొన్నారు.

## శింగనమల ప్రజా వేదికలో ఇచ్చిన అర్జీకి స్పందించిన జిల్లా కలెక్టర్ , సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ




నార్పల(జనం రిపోర్టర్ ):శింగనమల నియోజకవర్గం శింగనమల మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నార్పల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ (బాబు) నార్పల మండల కేంద్రంలో నూతనంగా ఆర్టిసి బస్టాండ్ ఏర్పాటు చేయాలని ప్రజా వేదికలో ఇచ్చిన అర్జీకి స్పందించిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ , మరియు నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ , సంబంధిత అధికారులను పంపి బస్టాండ్ నిర్మాణం కొరకు ఆర్టీసీ అధికారులు పాత బస్టాండ్ లోని సమస్యను చూసి శిథిలావస్థలో ఉన్న బస్టాండ్ పరిశీలన చేయడం జరిగింది.

## గంగాధర మండలం బీజేపీ పార్టీ అధ్యక్షునిగా పంజాల ప్రశాంత్




గంగాధర(జనం రిపోర్టర్ ):గంగాధర మండలం భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షునిగా పంజాల ప్రశాంత్ ఎన్నికైనట్టుగా కరీంనగర్ జిల్లా బిజెపి పార్టీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పంజాల ప్రశాంత్ మాట్లాడుతూ....నా మీద నమ్మకంతో మండల పార్టీ అధ్యక్షులుగా నియమించడం పట్ల భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకత్వానికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను, రానున్న రోజుల్లో గంగాధర మండలంలో బిజెపి పార్టీ బలోపేతం కోసం మరియు పార్టీ నిర్మాణం కోసం కృషి చేస్తానని సందర్భంగా అన్నారు.భారతీయ జనతా పార్టీ గంగాధర మండలం నూతన అధ్యక్షునిగా నా ఎన్నికకు సహకరించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి కి, కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు కి,చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరక శ్రవణ్ కుమార్ కి, జిల్లా కోశాధికారి వైద రామానుజన్ కి,మాజీ మండల అధ్యక్షులు కోల అశోక్ కి,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు దూలం కళ్యాణ్ కి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవల్లి శశిధర్ రెడ్డి కి, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీపతి చంద్రశేఖర్ కి, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు తుమ్ నారాయణ కి,జిల్లా ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ కి, మండల ప్రధాన కార్యదర్శి రేండ్ల శ్రీనివాస్ కి, గంగాధర మండల బూత్ అధ్యక్షులకు,మండల నాయకులకు,జిల్లా నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు.

## రమణీయంగ రంగనాథ స్వామి కళ్యాణం



రామడుగు,(జనం రిపోర్టర్ ):రామడుగు మండల కేంద్రంలోని శ్రీ అష్టసఖి వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీ అష్టసఖి వేణుగోపాల స్వామి ఆలయంలో గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని కొండగట్టు వేద పండితుల ఆధ్వర్యంలో మహోత్సవ వేడుకలను భక్తుల మధ్య కన్నుల పండుగ నిర్వహించడం విశేషం. వేద పండితుల మంత్రోత్సాహంతో భక్తులు ఆనంద భరితమై గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం కట్న కానుకలు సమర్పించి పెళ్లిని ఆలకించారు. భారతదేశంలోని రెండవ ఆలయంగా ఇది దక్షిణ ముఖ ద్వారం తో కూడుకున్నటువంటి శ్రీ అష్టసఖి వేణుగోపాల స్వామిని న పురాతన కాలంలో ఆలయాన్ని నెలకొల్పడంతో ప్రాముఖ్యత అంతరించుకుందని ఇలాంటి ఆలయంలో శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు అదృష్టంగా భావించవచ్చని పండితులు పేర్కొన్నారు. ఈ కళ్యాణ మహోత్సవానికి షా నగర్ గ్రామానికి చెందిన చిరుత రామచంద్రం సంధ్య దంపతులు గోశాలను ఏర్పాటు చేసి గోవులను బహూకరించారు. ఇట్టి కళ్యాణ మహోత్సవానికి శ్రీ రాజరాజేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో మహిళా మణులు అంత భోజన వసతులను తిలకించడం అందరినీ ఆకట్టుకుంది. ఇట్టి కార్యక్రమంలో పండితులు జన్మించి విజయేందర్ సుదర్శనం వేణు కొండగట్టు వేద పండితుల బృందం ఆలయ అభివృద్ధి నిర్వాహకుడు గాలిపల్లి శ్రీనివాస్ స్వచ్ఛంద సేవకులు పాత్రికేయులు తోట కృష్ణ మాజీ మండల ఉపాధ్యక్షులు పూరెళ్ళ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## గీతాంజలి మోడల్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



రామడుగు,(జనం రిపోర్టర్ ):రామడుగు మండల రుద్రారం గ్రామం లోని గీతాంజలి మోడల్ స్కూల్ ఆధ్వర్యములో ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమము ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు గుర్రం రాజశేఖర్ సంక్రాంతియొక్క విశిష్టత గురించి వివరిస్తూ సూర్యుడు మకరరాశి అందు ప్రవేశిస్తాడు మకర సంక్రమణం జరిగింది కావున దీనికి మకర సంక్రాంతి అని పేరు సంక్రాంతి ముందు రోజు వచ్చే పండుగ భోగి తర్వాత రోజు కనుమ అని వివరించారు, ఇట్టి కార్యక్రమములో రంగు రంగుల ముగ్గులు వేయడం జరిగింది సంక్రాంతి యొక్క గొప్పతనం వివరిస్తూ వివిధ నృత్యాలు మరియు నాటకా ప్రదర్శనలు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమములో రుద్రారం మాజీ ఏం.పి.టీ.సి.గుర్రం దేవిక రాజశేఖర్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తల్లి తండ్రులు పలుగొనడం జరిగింది.

## విజ్ఞాన్స్ లారా విద్యార్థినికి అమెజాన్‌లో రూ.40 లక్షల ఉద్యోగం




పొన్నూరు (జనం రిపోర్టర్ ):చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ లారా ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన సీఎస్ఈ విద్యార్థిని బయ్యన రేణు అక్షయకు అమెజాన్ కంపెనీలో రూ.40 లక్షల వార్షిక వేతనంతో కూడిన ఉద్యోగం వచ్చిందని విజ్ఞాన్స్ లారా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.ఫణీంద్రకుమార్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని బయ్యన రేణు అక్షయ తల్లిదండ్రులైన డాక్టర్ బీ.రాజీవ్%–% బీ.పద్మలను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ సాధారణ విద్యార్థినిగా విజ్ఞాన్స్ లారాలో అడ్మిషన్ సాధించి నేడు అమెజాన్‌లో రూ.40 లక్షల వార్షిక వేతనంతో కూడిన ఉద్యోగానికి ఎంపికవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఎందుకంటే ఐటీ రంగంలో మాంద్యం ముంచుకొస్తున్న తరుణంలో ప్రస్తుతం ఐటీ కంపెనీలు ఉద్యోగ నియామకాలు చేపట్టే పరిస్థితులు లేవన్నారు. అటువంటి పరిస్థితుల్లో కూడా తమ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో సత్తాచాటారని పేర్కొన్నారు. తమ విద్యార్థులకు కోర్ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించే విధంగా శిక్షణ ఇవ్వటం వలనే సాధ్యమయ్యిందన్నారు. తమ కళాశాలలో చదివే విద్యార్థులకు డిగ్రీ పట్టాతో పాటు, కళాశాలలో ఉన్నప్పుడే ఉద్యోగం వచ్చేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం వల్లే విద్యార్థులు వివిధ బహుళజాతి సంస్థలకు ఎంపికై సత్తాచాటుతున్నారని పేర్కొన్నారు. తమ కళాశాలలో మొదటి సంవత్సరం నుంచి ఇంజినీరింగ్ విద్యతో పాటు ప్రత్యేక తరగతులు, మేము అవలంభించే కౌన్సిలింగ్ సిస్టం విధానం, ప్రత్యేక ట్రైనింగ్ క్లాస్‌లే కారణమని పేర్కొన్నారు. విద్యార్థులను బలవంతంగా, బాధతో చదివించడం కాకుండా.... విద్యార్థులే స్వతహాగా చదువుకునే విధంగా ప్రోత్సాహించటం, ఆలోచన కలిగించటం, జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలనే అభిరుచిని కలగజేస్తామన్నారు. ప్రతి కంపెనీకి కావలసిన నైపుణ్యాలను దృష్టిలో పెట్టుకుని... వాటికి అనుగుణంగా విద్యార్థులకు శిక్షణ ఇస్తామని తెలిపారు. అనంతరం అమెజాన్‌లో రూ.40 లక్షల ఉద్యోగం సాధించిన విద్యార్థిని బయ్యన రేణు అక్షయను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ప్రిన్సిపల్ డాక్టర్ కే.ఫణీంద్ర కుమార్, ఉపాధి కల్పనాధికారులు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది పాల్గొని అభినందించారు.

## సకాలంలో పనులు చెల్లించి మునిసిపాలిటీ అభివృద్ధికి ప్రజలు సహకరించాలి

### మున్సిపల్ శాఖ కమిషనర్ సి డి ఎం డి ఓ డైరెక్టర్ టి.కే. శ్రీదేవి





అమరచింత వనపర్తి (జనం రిపోర్టర్ ):మునిసిపాలిటీలు అభివృద్ధి చెంది ప్రజల అవసరాలు తీరి కొత్త ప్రాజెక్టులు రావాలంటే ప్రజలు సకాలంలో పనులు చెల్లించి అభివృద్ధి సహకరించాలని మునిసిపల్ శాఖ కమిషనర్ సిడిఎంఓ టీ.కే. శ్రీదేవి అన్నారు. శనివారం ఆమె వనపర్తి జిల్లా అమరచింత పట్టణంలోని మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, వైస్ చైర్మన్ జిఎస్ గోపి కమిషనర్ నూరుల్ నజీబ్, కౌన్సిలర్లు సిడిఎంఓ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 2018లో అమరచింత మునిసిపాలిటీని చేయడంలో జనాభా ప్రాతిపదికన తీసుకొని కొత్త మున్సిపాలిటీలో అమరచింతను మున్సిపాలిటీగా చేశామని తెలిపారు. అయితే ఈ మునిసిపాలిటీలో పన్ను వసూలు



నత్తనడకన సాగుతున్నాయని ఆమె ఒకింత అసహనం వ్యక్తం చేశారు. ఏదైనా కొత్త ప్రాజెక్టు రావాలంటే అభివృద్ధి జరగాలంటే ప్రజలు సకాలంలో పనులు కడితేనే వారి అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికలు సిద్ధం చేస్తామని తెలిపారు. 2018లో 142 కొత్త మున్సిపాలిటీలు ఆవిర్భవించాలని తెలిపారు ఈ మధ్యనే 12 కొత్తవి మరో 5 చేర్చి 17 మున్సిపాలిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఇటీవలే పాలమూరు పాల్వంచ, మంచిర్యాల, నర్సాపూర్ కొత్త కార్పొరేషన్ లు గా ఏర్పడ్డాయి అన్నారు. పట్టణంలో బైపాస్ రోడ్డు గురించి ఆమె మాట్లాడుతూ ఎవరైనా ముందుకొచ్చినప్పుడే కొత్త ప్రాజెక్టులు చేపట్టవచ్చు అని తెలిపారు



బైపాస్ రోడ్డుకు ఇక్కడున్న భూములు ఉన్నవారు సహకరిస్తే తప్పకుండా బైపాస్ రోడ్డు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. మునిసిపాలిటీలో సిబ్బంది కొరతను విలేకరులు అడగగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా ఆవిర్భవించినప్పుడు ఆర్థిక శాఖ సిబ్బంది పెంపుదకు అంతా తొందరగా క్లియరెన్స్ ఇవ్వదని తెలిపారు. అయినప్పటికీ కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత దాన్ని అధిగమిస్తున్నామన్నారు. అమరచింత మున్సిపాలిటీలో టాక్సీ వస్తువుల్లో 40% చేశారని అయినప్పటికీ ఎల్ ఆర్ ఎస్ నత్త నడకన సాగుతుందని ఆమె అన్నారు. మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్స్ రిక్రూట్మెంట్ జరుగుతుందని అతి త్వరలో సిబ్బంది నియమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అడ్వకేట్ జనరల్ హైకోర్టు సీనియర్ న్యాయవాది దేశాయి ప్రకాష్ రెడ్డి, నాయకులు రాజేందర్ సింగ్, ఆయుబ్ ఖాన్ ,నాగభూషణం గౌడ్, రామస్వామి గౌడ్ ,కేజీ మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ తిరుమలేష్, సయ్యద్ కలాం పాషా, పోసిరి గారి విష్ణు తో పాటు పలువురు పాల్గొన్నారు.

## దొంగతనాలను అరికట్టేందుకు ఆలయ నిర్వాహకులతో ఎస్సై సమావేశం




అమరచింత వనపర్తి (జనం రిపోర్టర్ ):దొంగతనాలను అరికట్టేందుకు అమరచింత పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై సురేష్ మండలం లోని 14 గ్రామల ఆలయ పూజార్లు , చర్చి పాస్టర్లు, మస్జిద్,దర్గా ల నిర్వాహకులతో శనివారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. నేరాలను, దొంగతనాలను అరికట్టడంలో భాగంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎస్సై అవగాహన కల్పించారు. ప్రార్ధన మందిరాలను పకడ్బందీగా భద్రతా కల్పించడంలో భాగంగా లాకింగ్ సిస్టమ్ ను మార్చుకొని యూనివర్సల్ ఇన్విజిబుల్ లాకింగ్ సిస్టం ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ లాకును దేవాలయాలకు, మసీదులకు, చర్చిలకే



కాకుండా ఇండ్లకు కూడా అమర్చుకోవచ్చని ఎస్ఐ తెలిపారు. కార్పెంటర్ ,వెల్డర్ ల సహాయంతో దానిని ఎలా వినియోగించాలో వివరించారు .అలాగే ప్రతి గ్రామంలో ప్రార్థనా మందిరాల నందు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని వాటి ప్రాముఖ్యతను వివరించారు. వివరించారు. ఈ కార్యక్రమములో ఏఎస్ఐ జమీరుద్దీన్, పోలీసు సిబ్బంది, ఆయా గ్రామాల పెద్దలు 100 మంది పాల్గొన్నారు.

## 20 న వెయ్యి గొంతులు లక్షల డప్పుల సన్నాహక సదస్సు

### బెజ్జంకి అనిల్ మాదిగ ఎమ్మార్పిఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు




చొప్పదండి,(జనం రిపోర్టర్ ):హైదరాబాద్ లో ఫిబ్రవరి 7న జరుగబోయే వెయ్యి గొంతులు లక్ష డప్పుల మాదిగల గుండెచప్పుడు ప్రదర్శనను విజయవంతం చేయడానికికై ప్రారంవమైన ఉమ్మడి కరీంనగర్ జిల్లా కళాకారుల రథయాత్ర నేడు రుక్మపూర్ కట్నపెల్లి నుండి గుమ్లాపూర్ కి చేరుకుంది.కళామండలి రథయాత్ర రాష్ట్ర కోర్డినేటర్ రామంచ భరత్ మాదిగ హాజరై మాట్లాడుతూ....ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ న్యాయమైందని రాజ్యాంగ ధర్మాసనం సుప్రీంకోర్టు ఎస్సీలను ఏబిసిడిలుగా వర్గీకరించుకోవచ్చని రాష్ట్ర ప్రభుత్వాలు వారి జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ అమలు చేయాల్సిందిగా తీర్పు ఇచ్చింది ఈ నెల 20న ఉమ్మడి కరీంనగర్ జిల్లా కు మంద కృష్ణ మాదిగ వస్తున్నారు.ఫిబ్రవరి 7 హైదరాబాద్ నడిబొడ్డున లో వేల గొంతులు లక్ష డప్పులు కళాకారులతో మాదిగల గుండె చప్పుడు వినిపించబోతున్నారు.అందుకోసం వెయ్యి గొంతులు లక్షల డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం కరీంనగర్ జిల్లా పరిధిలోని ప్రతి గ్రామం నుండి ప్రతి ఒక్కరు ప్రతి ఇంటికో డప్పును సంకన వేసుకొని రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రామంచ భారత్,బెజ్జంకి అనిల్,తడగొండ శంకర్,మరాంపెల్లి శ్రీధర్,సిపెల్లి నరేష్, చిలుక దేవేందర్,కొత్తూరి మహేష్,దినకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి తేనేత కార్మికుల పాలాభిషేకం



అమరచింత వనపర్తి జ(జనం రిపోర్టర్ ):చేనేత కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరాల జల్లు కురిపించడం పై శనివారం అమరచింత పట్టణంలోని చేనేత సహకార సంఘం కార్యాలయం వద్ద కార్మికులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు పారుపల్లి చింతన్న క్లస్టర్ చైర్మన్ మాట్లాడుతూ చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం నేతన్న పొదుపు, నేతన్న భద్రత, నేతన్నకు భరోసా, అనే సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆమోదించినందుకు తాము ముఖ్యమంత్రిగా రుణపడి ఉంటామని తెలిపారు. చేనేత కార్మికులకు రుణమాఫీ చేసి ఉంటే మరింత సంతోషించే వారమని వారు. అనంతరం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ లచ్చన్న, నామాల రవి, నామాల కృష్ణయ్య, ఒగ్గు రామలింగం, తిరుమల నర్సింలు తోపాటు పలువురు పాల్గొన్నారు.

## కోడిపందాలు, పేకాట, మట్కా వంటి నిర్వాహకులపై కఠిన చర్యలు



రేపల్లె (జనం రిపోర్టర్ ):సంక్రాంతి పర్వతరాన్ని పురస్కరించుకుని రేపల్లె సబ్ డివిజన్ పరిధిలో పేకాటలు కోడిపందాలు మట్కాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పు అని డి.ఎస్.పి ఆవుల శ్రీనివాసరావు తెలియజేశారు శనివారం ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డ్యూడి ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలో అసంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు కొంతమంది తమకు అనుమతులు ఉన్నాయని కోడిపందాలు బర్లు తయారు చేసుకుందామని ఎటువంటి ఇబ్బందులు లేదని సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటున్నారని తెలియజేశారు ఎవరికీ ఎటువంటి అనుమతులు లేవని డిఎస్పి తెలియజేశారు. సంక్రాంతి సెలవుల్లో సొంత గ్రామాలకు వెళ్లేవారు విహారయాత్రలకు వెళ్లేవారు ఇంటిలో ఉన్న బంగారు వెండి వస్తువులను బ్యాంకులకర్లలో భద్రపరుచుకోవాలని ఇంటికి గట్టి తాళాలు వేసుకొని డిఎస్పీ ఆఫీసులో కానీ పోలీస్ స్టేషన్ లో కానీ ఫిర్యాదు చేస్తే ఆ ప్రాంతంలో పోలీస్ గస్తీ ఏర్పాటు చేస్తామన్నారు కోడిపందాలు జరక్కుండా ఉండేందుకు ఇప్పటికే 51 మంది కత్తులు కట్టే వారిని బైండ్ ఓవర్ చేయడం జరిగిందని తెలియజేశారు. ప్రజలందరూ సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకోవాలని సూచించారు.

# ఈ ఆరు నెలల్లో గాడితప్పిన వ్యవస్థల్ని సీఎం చంద్రబాబు సరిదిద్దారు

వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి

చంద్రబాబు , పవన్ కళ్యాణ్ ఆక్సిజన్ ఇచ్చి నిలబెట్టారు

సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సుపరిపాలనతో వేగవంతమైన నిర్ణయాలతో ప్రజల నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం నిలబెట్టింది

: ఏపీ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, కంచికచర్ల మం,(జనం రిపోర్టర్ ): (పరిటాల) : జనవరి 11:ప్రతిక్షణం ప్రజలకు మంచి చేసేందుకు పనిచేస్తున్నామన్నారు ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య. శనివారం ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం పరిటాల లో జిల్లా స్థాయి పల్లె పండుగ కార్యక్రమం - గోకులం షెడ్ల ప్రారంభోత్సవాలు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు జిల్లా ఇన్చార్జి మంత్రి సత్య కుమార్ యాదవ్ విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాథ్ (చిన్ని), కలెక్టర్ లక్ష్మీషా, కూటమి నేతలు, అధికారులతో కలిసి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మాట్లాడుతూ, చేయాల్సింది ఎంతో ఉందనే బాధ్యతను గుర్తించుకొని



ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రజల ఆశీస్సులు, భాగస్వామ్యంతో స్వర్ణాంధ్ర - 2047 విజన్తో ఆంధ్రప్రదేశ్‌ను నంబర్ వన్‌గా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిలబెడతారని స్పష్టం చేశారు.ఐదేళ్లలో విధ్వంసమైన రాష్ట్రం, అస్తవ్యస్తమైన వ్యవస్థలు, అప్పులు వారసత్వంగా వచ్చాయని విమర్శించారు. సంక్షోభాలను అవకాశాలుగా తీసుకొని సంక్షేమంగా మలిచే చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నుంచి రాష్ట్ర పునర్నిర్మాణం లక్ష్యంగా పని చేస్తోందని తెలిపారు. అమరావతి పునర్నిర్మాణాన్ని చేపట్టి రాష్ట్ర రూపురేఖలను మార్చబోతుందని, అందుకు సంబంధించిన పనులు కూడా శరవేగంగా పట్టాలెక్కుతున్నాయన్నారు. ఆరోగ్య శాఖ మంత్రిగా సత్య కుమార్ యాదవ్ ఉండటం అదృష్టమని, నందిగామలో 100 పడకల ఆసుపత్రిగా నిర్మాణానికి నిధులు మంజూరై ఉన్నాయని దీనికి సహకరిస్తున్న మంత్రి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఎంపీ చిన్ని నందిగామ నియోజకవర్గంలో ఎన్నికల ముందు నుంచే అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ, అన్ని కార్యక్రమాలలో వారి వంతు సహకారాలు అందిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. 'రాష్ట్రమే ఫస్ట్.. ప్రజలే ఫైనల్' అనే నినాదం కూటమి ప్రభుత్వ విధానంగా అమలు చేస్తూ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నామన్నారు.

## గేమ్ చేంజర్ సినిమా టికెట్ ధరలను తగ్గించాలి

## రాష్ట్ర ప్రభుత్వం మాట మార్చడం వెనక మతలబు ఏంటి?

ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్




అమరచింత వనపర్తి (జనం రిపోర్టర్ ): ప్రపంచవ్యాప్తంగా బాలీవుడ్ స్థాయిలో రిలీజ్ అయిన గేమ్ ఛేంజర్ సినిమా టికెట్ ధరలు పెంచుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేస్తున్నామని, పెంచిన సినిమా టిక్కెట్ల ధరలను తగ్గించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్), జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎండి కుతుబ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సినిమా టిక్కెట్ల ధరలను పెంచేది లేదంటూ అసెంబ్లీలో ప్రకటించారని గుర్తు చేశారు. కానీ సినీ పరిశ్రమ వారితో భేటి తర్వాత సీఎం మాట తప్పి గేమ్ చేంజర్ సినిమాకు అనుమతి ఇవ్వడం వెనక ఉన్న మతలబేంటని వారు ప్రశ్నించారు. ఎవరి ప్రయోజనాల కోసం మాట మార్చారో వెల్లడించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పూటకో నిర్ణయం తీసుకోవడం సరికాదని హితవు పలికారు. సీఎం అసెంబ్లీలో మాట్లాడిన మాటకు కట్టుబడి ఉండాలని విజ్ఞప్తి చేశారు. సినిమా టిక్కెట్ల ధరలను పెంచొద్దనీ, బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వొద్దని డిమాండ్ చేశారు. టిక్కెట్ల ధరలను పెంచడంతో ప్రేక్షకులపై భారం పడుతుందనీ, వినోదాన్ని పేదలకు దూరం చేయడమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ వైఎఫ్ నాయకులు శేఖర్ మైబు రవి పాల్గొన్నారు.

## తిరుమల లో జరిగిన విషాద ఘటన పై రాజకీయమా:- కందుల వేణు వర్ధన్ .



పొన్నూరు (జనం రిపోర్టర్ ):తిరుమల లో జరిగిన విషాద ఘటన పై రాజకీయమా అని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, అఖిల భారత గౌడ సంఘం గుంటూరు జిల్లా యువత అధ్యక్షుడు, తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత, పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ అన్నారు . శనివారం తెనాలి మారిస్ పేట ఆయన నివాసం వద్ద కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ తిరుమలలో జరిగిన విషాద ఘటన పై మానవత్వం మరచి విపక్ష నేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ నాయకులు రాజకీయం చేస్తున్నారు. ఆస్థమాతో బాధపడుతున్నా ఒక మహిళ ప్రాణం కాపాడాలని గేట్లు తెరిచిన సమయంలో దురదృష్టవశాత్తు చోటు చేసుకున్న తోక్కిసలాటను చిలువలు పలువుగా చేసి రాజకీయ స్వార్థం కోసం రాద్ధాంతం చేయడం వైయస్ జగన్ మోహన్ రెడ్డి కీ తగదని హితవు పలికారు జరిగిన దుర్ఘటన అందర్నీ కలచి వేసిందని అటు తితిదే,ఇటు ర్రాష్ట ప్రభుత్వం కూడా వేగంగా స్పందించి చర్యలు తీసుకోవడంతో పాటు బాధిత కుటుంబాలకు పరిహారం కూడా ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో వైకాపా జగన్ తీరును తీవ్రంగా తప్పుబట్టారు .స్వల్ప వ్యవధిలోనే ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి కూడా తిరుపతి కీ వెళ్లి పరిస్థితిని సమీక్షించారని తిరుమలలో ఎలాంటి ప్రమాదాలు అవాంఛనీయ ఘటనలు జరగకూడదనే ప్రభుత్వం తితిదే ఆలోచనగా చెప్పిన కందుల వేణు వర్ధన్ ఉహాగానాలు దుష్ప్రచారాలు కాకుండా విషాదానికి దారి తీసిన వాస్తావ పరిస్థితులను ప్రత్యక్ష సాక్షుల ద్వారా కూడా సీఎం చంద్రబాబు నాయుడు తెలుసుకున్నారని తెలిపారు. మృతుల కుటుంబాలను ర్రాష్ట ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని కందుల వేణు వర్ధన్ చెప్పారు.

# విజ్ఞాన్‌లో పల్లెవించిన సంక్రాంతి.



పొన్నూరు (జనం రిపోర్టర్ ):సంక్రాంతి విశిష్టతను తెలిపే రంగురంగుల రంగవల్లులు, హరిదాసు సంకీర్తనలు, కోలాటాలతో తెలుగు సంప్రదాయాలు ఉట్టిపడేలా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శనివారం సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య విద్యార్థులతో మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే రైతుల పండుగని తెలిపారు. మన పండుగల్లోని విశిష్టతను, శాస్త్రీయతను విద్యార్థులు గుర్తించాలని సూచించారు. ఈ సమయంలో రైతు లోకం పంట చేతికొచ్చిన ఆనందంలో ఉంటుందని చెప్పారు. సంక్రాంతి పర్వదినాల్లో పల్లెటూళ్లు ఎంతో అందంగా, ఆహ్లాదంగా ఉంటాయని చెప్పారు. రకరకాల జానపద వినోద





కళాకారులు, పగటివేషధారులు ఈ పండుగ సమయంలో పల్లెల్లో వినోదాన్ని పంచుతారని తెలిపారు. ఎడ్ల పందేలు, కోడి పందేలు, రంగవల్లులు, గొబ్బెమ్మలు.. ఇలా సంక్రాంతి అంటేనే సరదాల పండుగ అని చెప్పారు. తమ విద్యాసంస్థల్లో ఏటా అన్ని పండుగలను వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. పిల్లలకు సంస్కృతి సంప్రదాయాలపై గౌరవం పెంచాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. పాత పద్ధతులను గుడ్డిగా అనుసరించకుండా సొంత దారులు వెతకాలని విద్యార్థులకు సూచించారు. కళకళలాడిన యూనివర్సిటీ ప్రాంగణంసంక్రాంతి సంబరాలతో విశ్వవిద్యాలయ ప్రాంగణం కొత్త కళను సంతరించుకుంది. విద్యార్థులు గోమాతను పూజించారు. పొంగళ్లు పొంగించారు. చిన్నారులకు భోగి పళ్లు పోశారు. చెరుకుగడలు అల్లారు. రంగురంగుల ముగ్గులు వేశారు. భోగి మంటలు వేశారు. సంక్రాంతి పాటలు పాడారు. సంక్రాంతి విశిష్టతను తెలిపేలా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమ నృత్యాలు ఆకట్టుకున్నాయి. బొమ్మల కొలువులు ఏర్పాటుచేశారు. హరిదాసు సంకీర్తనలు వినిపించాడు. పిండి వంటలు వండారు. డోలు, సన్నాయిలతో వినోద బృందం కనువిందు చేసింది. గంగిరెద్దుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. రథం ముగ్గులు ఆకర్షించాయి. గాలిపటాలు, బెలూన్లు ఎగురవేశారు. ప్రత్యేక పూజలు జరిపారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ వైస్ చాన్స్లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పదవులకు న్యాయం చేయాలి



రేపల్లె(జనం రిపోర్టర్ ):మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్సిపి పార్టీలో నిబద్ధతతో పనిచేస్తున్న పలువురికి పదవులు ఇవ్వడం అభినందనీయమని రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి ఈ ఊరు గణేష్ తెలిపారు. శనివారం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పదవులు పొందిన నాయకులు రేపల్లె రూరల్ కన్వీనర్ గా మేడికొండ అనిల్ కుమార్ రేపల్లె పట్టణ కన్వీనర్ గా కరేటి శేషగిరిరావు నిజాంపట్నం మండలం కన్వీనర్ గా యార్లగడ్డ వెంకట రాంబాబు నగరం మండలం కన్వీనర్ గా ఇంకొల్లు రామకృష్ణ చెరుకుపల్లి మండల కన్వీనర్ గా వెంకటరామిరెడ్డి మీ ఎంపిక చేయడం అభినందనీయం అన్నారు పదవులు పొందిన వారు రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు సైనికులు వలె పనిచేయాలని డాక్టర్ గణేష్ అన్న జగన్మోహన్ రెడ్డి మీపై నమ్మకంతో పదవులు ఇచ్చారని ఆ పదవులకు వన్నె తేవాలని సూచించారు పదవులు పొందిన వారు శనివారం ఉదయం రేపల్లె పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి బాబు జగజీవన్ రావ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ర్యాలీగా రేపల్లె నుండి చురుకుపల్లి వెళ్లి డాక్టర్ ఈ ఊరు గణేశ్ ను దుశ్శాలువ పూలమాలలతో సత్కరించారు అనంతరం డాక్టర్ గణేష్ పదవులు పొందిన వారందరినీ సత్కరించి పార్టీ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో చిమట బాలాజీ. చిత్రాల ఊబేదు లియాకత్ భాష షేక్ అబ్దుల్ కదూస్ నీలా నాంచారయ్య వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు

# స్వతంత్ర వీరుడు వడ్డే ఓబన్న ఘనంగా వడ్డెర ఓబన్న జయంతి వేడుకలు



రామడుగు,(జనం రిపోర్టర్ ):స్వతంత్ర వీరుడు వడ్డే ఓబన్నకు తగినంత గుర్తింపు లభిస్తే, సంచార జాతి వడ్డెర కులానికే కాదు, బడుగు బలహీన వర్గాలందరికీ సంఘంలో గౌరవం లభిస్తుందని వడ్డెర కుల అధ్యక్షుడు పల్లపు రాజయ్య అన్నారు.ఓబన్న వడ్డెర కులానికి చెందిన వారు. బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలో ఉన్న సమయంలో, రేనాటి పాలేగాళ్లకు మరియు కుంఫనీ(కంపెనీ)కి తవర్జీ(అధికారాన్ని కుంఫనీకి ఇచ్చినందుకు పాలెగాళ్లకు ఇచ్చే భత్యం) విషయంలో ప్రారంభమైన ఘర్షణలు, క్రమేపీ సాయుధ పోరాటాలుగా మారాయి.ఆ పోరాటాల్లో ముఖ్యమైనది, నొస్సం పాలెగాడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరు. ఈ భీకర పోరులో, సైన్యాధ్యక్షుడిగా వడ్డే ఓబన్న పోషించిన వీరోచిత పాత్రను, చరిత్రలో తక్కువ చేయడం, అత్యంత దురదృష్టకరం. భయం ఎరుగని వడ్డెర్లు, బోయలు మరియు చెంచులతో కూడిన సంచార తెగల సైన్యాన్ని, సమర్థవంతంగా నడిపించి, దట్టమైన నల్లమల అడవుల్లో సైతం, కుంఫనీ సైన్యాన్ని ఊచకోత కోసి ఉరుకులు పెట్టించడంలో ముఖ్య పాత్ర పోషించిన వీరుడు మన వడ్డే ఓబన్న. నరసింహా రెడ్డికి ముఖ్య అనుచరుడిగా, తన నాయకుడిని మరియు అతని కుటుంబాన్ని కూడా కాపాడటంలో, ముఖ్య పాత్ర పోషించిన వడ్డే ఓబన్న వీరత్వాన్ని తక్కువచేయడాన్ని, ఈ రోజు వడ్డెర జాతి మాత్రమే కాదు, సభ్య సమాజం మొత్తం చాలా సీరియస్ గా తీసుకుంది.కనీసం ఇప్పటి నుండైనా, స్వతంత్ర వీరుడు వడ్డే ఓబన్నకు తగినంత గుర్తింపు లభిస్తే, సంచార జాతి వడ్డెర కులానికే కాదు, బడుగు బలహీన వర్గాలందరికీ సంఘంలో గౌరవం లభిస్తుందని భావించి, జనవరి 11న వడ్డే ఓబన్న జయంతిని ఘనంగా జరుపుకుంటున్నాము.ఈ కార్యక్రమంలో వడ్డెర కుల అధ్యక్షుడు పల్లపు రాజయ్య నర్సయ్య,ఉప అధ్యక్షుడు పల్లపు పోచయ్య,ప్రధాన కార్యదర్శి పల్లపు చిరంజీవి,కార్యదర్శి పల్లపు రాజశేఖర్,ప్రచార కార్యదర్శి పల్లపు సమ్మయ్య,క్యాషియర్ పల్లపు లచ్చయ్య,గౌరవ అధ్యక్షుడు పల్లపు భూమయ్య మరియు వడ్డెర కుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గిరిప్రదక్షిణలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీజేవైఎం కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్



చిన్న చింతకుంట (జనం రిపోర్టర్ ):చిన్న చింతకుంట మండలం శ్రీశ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం వద్ద శనివారం విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో కురుమూర్తి దగ్గర నిర్వహించిన గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో రాష్ట్ర బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిన్నంచెర్ల మనోహర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మనోహర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి అమావాస్య రోజు గిరిప్రదక్షిణ కార్యక్రమం కొనసాగించాలని కోరారు.ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ హిందువులంతా ఒక్కటై జాతీయ ఐక్యతను కాపాడాలని తెలిపారు.గిరిప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొన్న సాధువులకు, విశ్వహిందూ పరిషత్ సభ్యులకు, నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, వివిధ మండలాల అధ్యక్షులు, బిజెపి కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గోమ్ము కొత్తగూడెం, గంగారం గ్రామాలలో అంత్యక్రియల సహాయార్థం జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం.






ఎటపాకజనవరి (జనం రిపోర్టర్ ):అల్లూరి సీతారామరాజు జిల్లాఎటపాక మండలం,గొమ్ము కొత్తగూడెం గ్రామంలో ఉయిక రాంప్రసాద్ ,గంగారం గ్రామంలో మర్మం విజయ్ అనారోగ్య కారణాల వలన మరణించారు వారిది చాలా నిరుపేద కుటుంబమని ఈ విషయాన్ని తెలుసుకున్న జమాల్ ఖాన్ మరణించిన కుటుంబానికి తలా ఒక 3000 . రూపాయలు చొప్పున మొత్తం 6000 వేల రూపాయలుమృతుని కుటుంబ సభ్యులకు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పుట్టి రమేష్ బాబు కణితి మధు . ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు. ముత్తయ్య గుత్తా వెంకన్న పండ రమాదేవి. రాము ఉయిక. సున్నం శివాజీ జేకెసిటి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ. మహేష్ కుమార్ గౌడ్ ని కలిసిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్థ. సుధాకర్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి:(జనం రిపోర్టర్ ):తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి(టీపీసీసీ) అధ్యక్షులుశాసనమండలి సభ్యులు బొమ్మా. మహేశ్ కుమార్ గౌడ్ ని హైద్రాబాద్ లోనీ వారి నివాసంలో కలిసి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మున్సిపల్‌ఫ్లోర్ లీడర్ అర్థ. సుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా రాజకీయలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది..అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి ప్రాధాన్యం కల్పిస్తామని భరోస కల్పించారు...ఈ సందర్భంగా త్వరలోనే వికారాబాద్ జిల్లాలో పర్యటిస్తానని ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ తెలియజేసారు.



# ధనుర్ మాసం సందర్భంగా 27 వ పాశురం



రేపల్లె (జనం రిపోర్టర్ ):ధనుర్మాసాన్ని పరిష్కరించుకొని స్థానిక ముప్పడి రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి శనివారం ద్వాదశ సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం జరిగింది ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి అర్చక స్వామి శ్లోకం చెబుతూకూడారై వెల్లుమ్ శీర్ గోవిన్దా వున్దన్నై ప్పాడిప్పఱై కొణ్డు యామ్ పెరు శమ్మానమ్ నాడుపుకళుమ్ పరిశినాల్ నన్దాక శూడగమే తోళ్ వళై యేతోడేశెవిప్పూ యామిణిహెమ్ పాడగమే యేన్దనైయ పల్ కలనుమ్ అడైయుడుప్పోమ్ అతన్ పిన్నే పాల్ శోఱు మూడ, నెయ్ పెయ్ తు మళు ఒగైవళివారకూడి యిరుస్టు కుళిర్ న్దేలో రెమ్బావాయ్.

## శ్లోకంభావం వివరించారు

నిన్ను ఆశ్రయింపని వారిని కూడా వారి మనసులను మార్చి నీకు దాసులౌనట్లు చేసి విజయాన్ని సాధించగల ధీమంతుడౌ ఓ గోవిందా! నిన్ను సుత్తించి నీనుండి 'పఱ' అనే వాద్యాన్ని పొంది లోకులచే సన్మానింపబడలేనని మా కోరిక నీ అనుగ్రహానికి పాత్రులమైన మమ్ము లోకమంత పొగడాలి. మేము పొందు ఆ సన్మానము లోకులందరూ పొగుడునట్లుండాలి. అనాటి మా రూపాలు ప్రకాశవంతంగా, తేజోమయంగా విరాజిల్లుతూ వుండాలి. దానికై మాకు కొన్ని భూషాణాలు కావాలి. ముంజేతులకు కంకణాలు కావాలి. భుజముల నాలంకరించుకొనుటకు భుజకీర్తులు కావాలి. దండలకు తోడవులును బిబి ఇంకా ఎన్నో అభూషణములను నీవనుగ్రహించగ మేము ధరించాలి. సన్మానమొందాలి. వీటన్నింటిని ధరించి ఆపై మేలిమి చీరలను కట్టుకోవాలి. అటుపై క్షీరాన్నము మునుగునట్లు పోసిన నేయి మోచేతిగుండా కారుచుండగ మేమంతా నీతో కలసి చక్కగా అరిగించాలి. ఇదీ మా కోరిక . ఇట్టైన మా వ్రతము మంగలప్రదమైనట్లే!

## అవతారిక:-

స్వామిమొక్క ఆశ్రిత వ్యామోహాన్ని కీర్తించి వ్రతమును చేయటానికి కావలసిన పరికరాలన్నింటినీ అర్ధించారు గోపికలు . గోపికలు కోరిన పరికరాలన్నీ స్వామితో విడదీయరానివే! అంటే స్వామి తమతోనే వుండాలని ద్వానించేవిధంగా గోపికలు చాల చాతుర్యంతో వ్యవహరించారు. అనగా స్వామి గోపికలను సంపూర్ణంగా కటాక్షించాలని కోరారు. స్వామి యిదంతా విని 'మీరు చేసే వ్రతానికి ఫలాన్ని వివరించండి' అన్నారు గోపికలు యీ పాశురంలో ఆ ఫలాన్ని వివరిస్తున్నారు.

## సంక్రాంతి పండుగ సెలవులకు వెళ్లేవారు

### ఈ దిగువ ఉన్న నిబంధనలను తప్పకుండా పాటించవలెను..!!

### జిల్లా ఎస్పీ కే నారాయణరెడ్డి ఐపీఎస్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ): వికారాబాద్ జిల్లా కేంద్రంలోని పండుగ సెల్లులోకి వెళ్లేవారు ఈ దిగువ తెలియజేసిన నిబంధనలను తప్పకుండా పాటించాలని వికారాబాద్ జిల్లా ప్రజలకు వికారాబాద్ జిల్లా ఎస్పీ కే నారాయణరెడ్డి తెలిపారు.ఊరు వెళ్లేటప్పుడు ఖరీదైన వస్తువులు ఉంచకుండా బ్యాంకు లాకర్లో పెట్టుకోవాలి ఊరు వెళ్తున్నావ్ అన్న విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేయవద్దు డోర్స్ కు సెంటర్ లాకింగ్ సిస్టం వాడండి.గ్రామాల్లోని ప్రజలు సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం ఇవ్వండి సీసీ కెమెరాలు ఆన్లైన్లో చూసుకుంటూ ఉండండి. అపరిచితుల్లో వ్యక్తులు వస్తే వారి సమాచారం పోలీస్ స్టేషన్ లో తెలియజేయండి.శివారు ప్రాంత కాలనీలో తాళం వేసిన ఇళ్లను అపరిచిత వ్యక్తులు ఉదయం వేళ వెతకటం రాత్రివేళ చోరీలకు పాల్పడటం జరుగుతుంది అట్టి వారిపై నిఘా ఏర్పాటు చేయవలెను.ఇరుగుపొరుగు వారిని ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పండి. పక్కింటి వారి ధర ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవడం మంచిది.ఇంట్లో కుటుంబ సభ్యులు వెళ్ళగా ఉన్న మహిళలు వృద్ధులు అపరిచితుల సమాచారం పేరుతో వస్తే నమ్మకండి. తాళం వేసి మీరు ఊరు వెళ్లే సమయంలో దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయండి. పోలీస్ శాఖ వారికి దొంగతనాలపై అనుమానితుల సమాచారం అందించి దొంగతనాల్లో నివారణకు సహకరించండి ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వదలుచుకునేవారు 100 కు డయల్ చేయండి.

## చైనా మంజా ను ఉపయోగిస్తే కఠినమైన చర్యలు. -

### టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్, సి.ఆంజనేయులు..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి: (జనం రిపోర్టర్ ):జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీస్ అధికారులు తాండూరు పట్టణంలోని గాలిపటాలు అమ్మే దుకాణంపై దాడి చేసి షాపు యజమాని సచిన్ నుండి సుమారు రూ.6,400/- రూపాయల విలువ గల 32 ప్యాకెట్ల, ప్రభుత్వ నిషేధిత చైనా మంజా ను స్వాధీనం చేసుకొని తాండూరు టౌన్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది అని టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు తెలియజేయడం జరిగింది. జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో ఎవరైనా ప్రభుత్వ నిషేధిత చైన మంజా లను వాడితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు తెలియజేయడం జరిగింది.

## జనం రిపోర్టర్ కథనానికి "స్పందన".







పొన్నూరు(జనం రిపోర్టర్ ):"పాఠశాల ముందు సినిమా బ్యానర్లు "కథనం శుక్రవారం జనం రిపోర్టర్ దినపత్రికలో ప్రచురించారు. స్పందించిన మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు శనివారం సిబ్బందితో ఫ్లెక్సీ ను వెంటనే తొలగించారు. వార్త కథనానికి స్పందించిన కమిషనర్ కు తల్లిదండ్రులతో పాటు పట్టణ ప్రజలు అభినందించారు. సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్న "జనం రిపోర్టర్" దినపత్రికను కూడా ప్రజలు అభినందించారు.

# రామగుండం ఎన్టిపిసి లో వేలేకర్లతో ఎన్టిపిసి చీఫ్ జనరల్ మేనేజర్ చందన్ కుమార్ సమంత పరిచయ వేదిక..



రామగుండం: (జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 11. రామగుండం ఎన్టిపిసి లో జనవరి 11, 2025న ఇడిసి మిలీనియం హాల్‌లో మీడియా ఇంటరాక్షన్ నిర్వహించబడింది. ఎన్టిపిసి చీఫ్ జనరల్ మేనేజర్ చందన్ కుమార్ సమంత 1988లో రామగుండం నుండి తన ప్రయాణాన్ని ప్రారంభించారు. వివిధ ఎన్టిపిసి పవర్ స్టేషన్లలో వివిధ పదవులను నిర్వహించిన తర్వాత ఇప్పుడు జనవరి 4, 2025న.రామగుండం తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ల ప్రాజెక్ట్ హెడ్‌గా బాధ్యతలు స్వీక తెలంగాణ పనితీరు యొక్క అవలోకనంతో పాటు రామగుండం చుట్టూ పర్యావరణ, పరిరక్షణ సిఎస్ఆర్ వివిధ రంగంలో చేసిన వివిధ పనులను చూపించి వివరించారు. రామగుండం ప్రాజెక్టు అధిపతి మీడియాతో మాట్లాడుతూ, తన మొదటి విద్యుత్ కేంద్రానికి తిరిగి రావడం పట్ల ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు, దక్షిణ భారతదేశంలో అతిపెద్ద, ఎన్టిపిసి మొదటి తరం విద్యుత్ కేంద్రాలలో ఒకటిగా రామగుండం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. రామగుండం ప్రాజెక్టు అధిపతిగా బాధ్యతలు స్వీకరించడానికి ముందు ఎన్టిపిసి సాయిల్ పవర్ కంపెనీ లిమిటెడ్ -భిలాయ్ అధిపతిగా, అరవలి పవర్ కంపెనీ సిఇఒ గా,పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్-నబీనగర్ ప్రాజెక్టు అధిపతిగా పనిచేసిన ఆయన ఎన్టిపిసి తో తన ప్రయాణం గురించి అంతర్దృష్టులను పంచుకున్నారు. ఎన్టిపిసి వృద్ధిలో ప్లాంట్ యొక్క చురుకైన పాత్రను, ముఖ్యంగా తెలంగాణ, తాజా సాంకేతిక



పరిజ్ఞానాలను జోడించడం ద్వారా, దాని స్థానాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన వివరించి చెప్పారురామగుండం ఇటీవల 40 సంవత్సరాల కార్యాచరణ శ్రేష్ఠత వేడుకలను, విద్యుత్ రంగంలో ఎన్టిపిసి 50 సంవత్సరాలు పూర్తి చేసిన మైలురాయిని కూడా హెడ్ ఆఫ్ ప్రాజెక్ట్ ప్రస్తావించింది. 40 సంవత్సరాలకు పైగా ఎన్టిపిసి తో కలిసి పనిచేస్తున్న మీడియా యొక్క దీర్ఘకాల మద్దతును ఆయన అభినందించారు, నిరంతర సహకారం యొక్క అంచనాను వ్యక్తం చేశారు. ఇరుపక్షాల దృక్కోణాలను చేర్చడం ద్వారా పారదర్శకతను కొనసాగించడం యొక్క ప్రాముఖ్యతను, ఖచ్చితమైన,సమగ్రమైన సమాచారాన్ని నిర్ధారించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమం సమాజంలో 'నాల్గవ స్తంభం' అయిన మీడియాతో సంబంధాన్ని బలోపేతం చేయడానికి, దేశ పురోగతి, వృద్ధికి కలిసి పనిచేయడానికి ఒక అవకాశాన్ని అందించింది. ఈ కార్యక్రమంలో రామగుండం, తెలంగాణ ఎన్టిపిసి ప్రాజెక్టు సి.కె సమంత, తో పాటు రామగుండం జనరల్ మేనేజర్ (ఓ అండ్ ఎం ) ఎ కె. త్రిపాఠి, తెలంగాణ జనరల్ మేనేజర్ (ఓ అండ్ ఎం ) ఎ.ఆర్ దాష్, జనరల్ మేనేజర్ (నిర్వహణ) జనరల్ మేనేజర్ సంపత్, (సి అండ్ టి ) జనరల్ మేనేజర్ (ఆపరేషన్స్) సంతోష్ తివారీ, జనరల్ మేనేజర్ (ఆపరేషన్స్) కె.సి సింఘా రాయ్, బిజోయ్ కుమార్ సిక్దార్, హెడ్ ఆఫ్ హెచ్ఆర్, అడిషనల్ జనరల్ మేనేజర్ టెక్నికల్ సర్వీస్, డి.ఎస్ రావత్ మీడియా ప్రతినిధులతో సంభాషించారు, వివిధ అంశాలపై చర్చించారు.ఎచ్ ఆర్ , యాష్ యుటిలైజేషన్, ఇ ఎం జి నుండి ఇతర సీనియర్ అధికారులు 50 మందికి పైగా రిపోర్టర్లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైద్య సేవలు అందించడమే నా లక్ష్యం...

### తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ప్రాథమిక వైద్య కేంద్రం అంతార్గం లో 108 వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్...





రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 11. అంతర్గం మండల పరిధిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదేశాలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని, 108 వాహనాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ మక్కన్ సింగ్ మాట్లాడుతూ...రామగుండం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించదానికి ప్రభుత్వ పథకాలు కాకుండా, రామగుండం అభివృద్ధి కోసం బట్టి విక్రమార్క అదేవిధంగా శ్రీధర్ బాబుల చొరవతో ప్రత్యేక నిధులు



తీసుకొని రావడం జరుగుతుంది.ఈ సందర్భంగా బట్టి విక్రమార్క కి , శ్రీధర్ బాబు కి రామగుండం




ప్రజల పక్షాన ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.ఇంటి ఇంటికి ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల క్షేమము కోసం వైద్యులు, ఆశ వర్కర్లు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా, మీ మీ గ్రామాల్లో ఉన్న రెసిడెన్షియల్ స్కూల్ లలో ఉన్నటువంటి విద్యార్థుల ఆరోగ్యం గురించి మీరు కార్యక్రమాలు చేపట్టాలని వారికి సూచనలు చేసిన ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి, మండల వైద్య అధికారులు , సిబ్బంది ,మండల అధ్యక్షుడు హనుమాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల కుటుంబానికి అండగా నేనున్నా.....

### ఈ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి చేయూత అందిస్తోంది....

### దివ్యాంగులకు బాసటగా నిలుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి సర్కారు....

### రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్....



గోదావరిఖని(జనం రిపోర్టర్ ): అధికారం లోకి వచ్చిన అనతి కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి బాసటగా ఉంటుందని, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ స్పష్టం చేశారుఈ మేరకు గోదావరిఖనిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దివ్యాంగులకు బ్యాటరీ తో నడిచే ట్రై సైకిళ్లతో పాటు, మరికొందరికి చెవిటి మిషన్లను అందజేశారు.సుమారు 19 లక్షలకు పైగా వ్యయంతో స్థానికంగా ఉన్న దివ్యాంగులకు ప్రభుత్వం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారుచేసిన సైకిళ్లు, చెవిటి యంత్రాలను అందిస్తున్నామని ఆయన అన్నారు. సమాజంలో అందరితోపాటు వీరిని సమానంగా చూడాలని పేర్కొన్నారు.దివ్యాంగుల నిర్ధారణ ద్వారా పర్సంటేజీ ఆధారంగా వారికి కావలసిన పరికరాలు అందిస్తున్నామని అన్నారు. అదేవిధంగా ఇంకా మిగిలి ఉన్న దివ్యాంగులకు వీలైనంత త్వరగా వారికి కావలసిన యంత్రాలను, సైకిళ్లను అందిస్తామని పేర్కొన్నారు.ఏ ఒక్కరు నిరాశ పడాల్సిన అవసరం లేదన్నారు. అదేవిధంగా ఎప్పటికప్పుడు జిల్లాలలో దివ్యాంగులకు డాక్టర్ల చేత ప్రత్యేక పరీక్షలు నిర్వహించి, అర్హులైన వారికి సర్టిఫికెట్ల ఆధారంగా ప్రభుత్వ



ప్రయోజనాలను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు.గత ప్రభుత్వం దివ్యాంగుల విషయంలో నిర్లక్ష్యం చేసి ఇబ్బందులకు గురి చేసిందని గుర్తు చేశారు. వారికి అండగా ఉండాలే కాని.. ఇబ్బందులకు గురి చేయడం ద్వారా మనోధైర్యాన్ని కోల్పోతారని పేర్కొన్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు ఉన్న క్యాంప్ ఆఫీసులో తనను నేరుగా సంప్రదించాలని సూచించారు. ఇది ప్రజా ప్రభుత్వం, ప్రజలే పాలించే పాలకులని



ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ ,డి డబ్ల్యూ ఒ వేణుగోపాల్ రావు , రామగుండం సిడిపిఓ అలేఖ్య పటేల్,ఎఫ్ ఆర్ ఒ స్వర్ణలత , డిసి పోషణ్ అభియాన్, అనిల్ కుమార్,డిసిపిఒ కమలాకర్,సిఎ సాక్కి స్వప్న, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ జిల్లాల అధ్యక్షులు, తదితరులు ఉన్నారు.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక



## గోవుల సంరక్షణ నిమిత్తం గోకులాల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది - ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

వేపాడ:- అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ఎస్.కోట శాసనసభ్యురాలు శ్రీమతి కోళ్ల లలిత కుమారి పేర్కొన్నారు.



(జనం రిపోర్టర్ ):నియోజకవర్గంలో పాడి పరిశ్రమను అభివృద్ధి కృషి చేస్తా, పాడి రైతులకు అండగా ఉంటానని తెలిపారు..!మినీ గోకులం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే శ్రీమతి కోళ్ల లలిత కుమారి గారు..!రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల అభ్యున్నతికి కృషి చేస్తుందని శృంగవరపుకోట శాసనసభ్యురాలు శ్రీమతి కోళ్ల లలిత కుమారి పేర్కొన్నారు...వేపాడ మండలం సోంపురం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన మినీ గోకుల షెడ్లను శృంగవరపుకోట నియోజకవర్గ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ ఏ.పీ.ఓ మరియు ఎంపీడీఓ గారితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి కోళ్ల లలిత కుమారి గారు మాట్లాడుతూ" నియోజకవర్గంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. నిధుల దుర్వినియోగానికి పాల్పడి పాడి పరిశ్రమను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు.కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే 12500 గోకులాల నిర్మించిందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల కష్టాలను తెలుసుకుని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు మరియు ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు ఎన్.ఆర్.జీ. ఎస్ ద్వారా 90 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు మరియు 10 శాతం రైతులు నిధులతో పశువుల పాకాలను ఏర్పాటు చేశారన్నారు. మండలంలో సుమారు 121 గోకులాలను అవసరమైన వారికి ఇవ్వడం జరిగిందన్నారు. వీటిని ఉపయోగించుకొని పాడి రైతులు అభివృద్ధి చెందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి లక్ష్మి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి,జనసేన మండల పార్టీ అధ్యక్షులు సుంకరి అప్పారావు, నీటి సంఘం ప్రెసిడెంట్ జాగరపు రాము, జొన్నపల్లి సత్తిబాబు, మళ్ల రమణ,నెక్కల కృష్ణ,నెక్కల సత్యనారాయణ,మాజీ ఎంపీటీసీ నిరుజోగి అమ్మతల్లినాయుడు మరియు పాడి రైతులు, తెలుగుదేశం బిజెపి, జనసేన కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న బాలుని వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం....



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 11. గోదావరిఖని బస్టాండ్ కాలనీకి చెందిన. దోనుగు రవీందర్ సృజన దంపతుల కుమారుడు, 8 సంవత్సరాల దోనుగు హర్షవర్ధన్ కొన్ని ఏళ్ల నుండి అనారోగ్యంతో బాధపడుతుండగా, గోదావరిఖని తిలక్ నగర్ ప్రాంతానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు పాకలపాటి శాంతి లత- కిరణ్ కుమార్ దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకొని, శనివారం గోదావరిఖని బస్టాండ్ కాలనీలో హర్షవర్ధన్ నానమ్మ మల్లమ్మకు, "వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ "ఆధ్వర్యంలో, హర్షవర్ధన్ వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం గా 2500 రూపాయలను శాంతి లత అందించారు. అనంతరం వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్. సురభి శ్రీధర్ మాట్లాడుతూ. గోదావరిఖని బస్టాండ్ కాలనీ చెందిన రవీందర్ సృజన దంపతుల కుమారుడు 8 సంవత్సరాల బాలుడు హర్షవర్ధన్ కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతడాగా, కుమారిని వైద్య చేపించుకోలేని సోమత ఉండడంతో, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న శాంతి లత ఆర్థిక సాయం చేయడానికి ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. తమ పెళ్లిరోజులు పురస్కరించుకొని సేవ కార్యక్రమం చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. వారికి తమ సంస్థ ద్వారా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని సురభి శ్రీధర్ తెలిపారు. దాతలు ముందుకు వచ్చి హర్షవర్ధనకు సహాయ సహకారాలు అందించాలని దాతలను డాక్టర్ సురభి శ్రీధర్ కోరారు. ఈ కార్యక్రమంలో "వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ" మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వేముల రమేష్, సామాజిక సేవకుడు డా, దేవి నర్సయ్య, ముల్కల ప్రసాద్, తాళ్ల సంపత్, తాటిపాముల దత్తాద్రి, గాదం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం- 1999-2000 బ్యాచ్ !!!



(జనం రిపోర్టర్ ):మార్పుల అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం లోని నార్పల మండల కేంద్రంలో గల ప్రభుత్వ బాలుర పాఠశాల లో 1999-2000 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ ఆత్మీయ సమ్మేళనానికి పూర్వ విద్యార్థులు దాదాపుగా అందరూ హాజరవ్వడం విశేషం. ఉపాధ్యాయులందరికీ పూర్వ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. సమావేశాన్ని హిందీ పాఠాలు బోధించిన బేగం మేడమ్ తో జ్యోతి ప్రజ్వలన చేపించి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సమావేశానికి పాఠాలతో పాటు క్రమశిక్షణ నేర్పించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. ఎక్కడెక్కడో స్థిరపడిన వారందరూ ఒకే వేదిక మీద కలుసుకోవడం ఎంతో ఆనందదాయకంగా ఉందని, గతంలో వారు చదువుకున్న సమయంలో చేసిన అల్లరిని, ఉపాధ్యాయులతో ఉన్న సంబంధాలను, తోటి స్నేహితులతో ఉన్న గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. సమావేశానికి హాజరైన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు సన్మానించారు. ఈ సమావేశం జరగడానికి అహర్నిశలు కృషి చేసిన కలవాయి విశ్వనాథరెడ్డిని తోటి విద్యార్థిని విద్యార్థులందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో పాటు పూర్వ విద్యార్థులందరూ పాల్గొన్నారు.

# క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం..!!

### టోర్నమెంట్లతో క్రీడాకారుల్లో నైపుణ్యం మెరుగు..!!
### ఎమ్మెల్యే బి ఏం ఆర్ కప్పుకు స్పందన అభినందనీయం..!!
### తాండూర్ లో ముగిసిన టోర్నమెంట్..!!
### విజేతలకు బహుమతులు అందించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి..!!
### తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని రామ్మోహన్ రెడ్డి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : తాండూర్ (జనం రిపోర్టర్ ): క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. ఈనెల 8వ తేదీన పట్టణ శివారి గౌతమి మోడల్ స్కూల్లో ఏర్పాటు చేసిన నియోజకవర్గం ఎమ్మెల్యే బి ఎమ్ ఆర్ క్రీడా టోర్నమెంట్ శనివారం ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గత నాలుగు రోజుల నుండి జరిగిన కబడ్డీ, కోకో, వాలీబాల్, త్రో బాల్, పోటీలలో గెలిచిన విజేతలకు ఎమ్మెల్యే తన చేతుల మీదగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు నైపుణ్యాలను మోరుగుపరిచేందుకు గవర్నమెంట్ లో దోహద పడతాయన్నారు. క్రీడ పోటీల్లో వల్ల విద్యార్థులలో స్నేహపూరిత వాతావరణం,పోటీ తత్వం, క్రమశిక్షణ మెరుగు పడతాయి అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటమి లను సహజంగా తీసుకోవాలన్నారు. తాండూర్ నియోజకవర్గం లో క్రీడలతో పాటు క్రీడాకారుల అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తామన్నారు. అదేవిధంగా నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి టర్ను మెంట్లో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వం, ప్రైవేట్ పరంగా 50 పాఠశాలలో నుంచి 191 టీమ్లు వారిగా 2100 ఒక వంద మంది. క్రీడాకారులు పాల్గొనడం సంతోషకరమన్నారు. టర్ను మెంట్ను విజయవంతం చేసిన నిర్వాహకులు అందరికీ కృతజ్ఞులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్నం పరిమల్, తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అట్లున్నం బాల్రెడ్డి, తాండూర్ డి.ఎస్.పి బాలకృష్ణ రెడ్డి, కోట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, డిసిసిబి మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, కరణం పురుషోత్తం రావు, కౌన్సిలర్లు పట్ల నిరజబాల్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, సోమశేఖర్, కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు శోభ రాణి, గాజుల మాధవి, నాయకులు మహిపాల్ రెడ్డి, లొంక నర్సింలు, అజయ్ ప్రసాద్, తాండూరు రూరల్ సిఐ, నాగేష్, ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్, పీడీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, కప్ 2025.. టోర్నమెంట్ విజేతలు... వాలీబాల్ విజేతలు..... మొదటి బహుమతి బషీరాబాద్ జడ్పీహెచ్ఎస్... రెండవ బహుమతి మంబాపూర్ జడ్పీహెచ్ఎస్... మూడవ బహుమతి జడ్.పి.హెచ్.ఎస్ మల్కాపూర్...

### త్రోబాల్ విజేతలు.....

మొదటి బహుమతి గంగోత్రి స్కూల్ తాండూర్ పట్టణం.. రెండవ బహుమతి మారుతి స్కూల్ తాండూర్... మూడవ బహుమతి గౌతమి మోడల్ స్కూల్ తాండూర్... కబడ్డీ విజేతలు ( బాలికలు) మొదటి బహుమతి జడ్.పి.హెచ్.ఎస్ యాలాల్... రెండవ బహుమతి గౌతమి మోడల్ స్కూల్ తాండూర్... మూడవ బహుమతి జడ్పీహెచ్ఎస్ అగ్గనూర్... కబడ్డీ విజేతలు( బాలురు) మొదటి బహుమతి గౌతమి మోడల్ స్కూల్ తాండూర్ రెండవ బహుమతి జడ్.పి.హెచ్.ఎస్ పగిడ్యాల్ మూడవ బహుమతి జడ్.పి.హెచ్.ఎస్ మంబాపూర్... కోకో విజేతలు ( బాలురు) మొదటి బహుమతి గౌతమి మోడల్ స్కూల్ తాండూర్ రెండవ బహుమతి అక్షర కన్స్ స్టెప్స్ స్కూల్ తాండూర్ పట్టణం మూడవ బహుమతి నలంద స్కూల్ తాండూర్ పట్టణం... కోకో విజేతలు ( బాలికలు) మొదటి బహుమతి జెడ్పిహెచ్ఎస్ అగ్గనూర్ రెండవ బహుమతి కృష్ణవేణి కాన్సెప్స్ స్కూల్ తాండూర్ పట్టణం మూడవ బహుమతి సెయింట్ మార్క్ స్కూల్ తంద్రుపట్టణం.. ఈ నియోజకవర్గ పాఠశాల స్కూల్ విద్యార్థులకు టోర్నమెంట్ ల ద్వారా ప్రైజులు అందరి చేయడం జరిగిందని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు పాటలు పోటీల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలని అన్నారు.

## కోడి పందెం వేస్తే కఠిన చర్యలు



రేపల్లె (జనం రిపోర్టర్ ):బాపట్ల జిల్లా పోలీస్ ఉన్నతాదికారుల అదేశముల మేరకు రేపల్లె పోలీస్ స్టేషన్ సీఐ ఎ మల్లిఖర్జున రావు రేపల్లె పోలీస్ స్టేషన్ పరిధిలో కోడి పందేముల లో కోళ్ళకు కత్తులు కట్టె వారిని శనివారం పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చినారు. వారితో కోడి పందెములు వేయరాదు అని, కోళ్ళకు కత్తులు కత్తి పందెములు వేసినచొ వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని, పోలీస్ వారి ఆజ్ఞలను పాటంచనిచో వారిపై ఆమ్స్ యాక్ట్ పెట్టి వారిని నగర బహిష్కరణ చేస్తామని హెచ్చరించినారు. ఎలాంటి జూద క్రీడలు నిర్వహించ రాదనీ ఎవరి వద్ద అయిన జూద క్రీడలు సమాచారము ఉన్నచో 9440796169 నంబర్ కు తెలియ చేయమని సీఐ తెలిపినారు. కోళ్ళకు కత్తులు కట్టె వారిని బైండోవర్ చేసి రేపల్లె ఎం ఆర్ ఓ ముందు హాజరు పరచినారు...

## బ్రహ్మణపల్లి రైతు వేదికలో కల్యాణ లక్ష్మీ, షాద్ ముబారక్ చెక్కుల పంపిణీ.....

### కళ్యాణ్ లక్ష్మి చెక్కులు తీసుకున్న ప్రతి ఒక్క రికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్.....



రామగుండం:(జనం రిపోర్టర్ ): రామగుండం: జనవరి11.అంతర్గం మండలంలోని బ్రహ్మణపల్లి రైతు వేదిక లో తహసీల్దార్ ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మీ, షాద్ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని కల్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల సంక్షేమం కోసం , ఆడ




బిడ్డలకు జన్మానించిన కుటుంబానికి అండగా ఉండాలనే ఉద్దేశ్యం తో కల్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఒక్క దిక్కు సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే మరో దిక్కు ఈ ప్రాంత అభివృద్ధి కోసం అనేక నిధులు విడుదల చేస్తున్న రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.అంతర్గం మండలంలోని వివిధ గ్రామాల అభివృద్ధికి బాటలు వేయడం జరుగుతున్న తరుణంలో సుమారుగా 80 కోట్ల రూపాయల డాంబర్ రోడ్డు లు వేయానున్నట్టు ఎమ్మెల్యే పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రణాళికలు సిద్ధం చేసి, బండల వాగు ప్రాజెక్టు నిర్మాణం చేయడానికి సన్నాహాలు చేయడం జరిగిన గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి, 10 సంవత్సరాలు కాలయాపన చేయడం



జరిగింది.కానీ మళ్ళీ మన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఈ బండలవాగు ప్రాజెక్టు ను అతి త్వరలోనే 250 కోట్ల రూపాయల నిధులతో ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా, బండల వాగు ప్రాజెక్టు నిర్మాణానికి అంతర్గం, పాలకుర్తి మండల రైతులకు సాగు నీరు ఇవ్వడానికి అతి త్వరలో బండల వాగు ను ప్రారంభించడం జరుగుతుంది. వచ్చే సంవత్సరం లో పాలకుర్తి రిజర్వేయర్ ను కూడా రైతుల కోసం , వారి అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్రం చిత్తశుద్ధితో ఉన్నది అని తెలియజేయడానికి ఈ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు రుజువు చేస్తున్నాయి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంతర్గం తహసీల్దార్, మార్కెట్ వైస్- చైర్మన్ మడ్డి తిరుపతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హనుమాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు, రెవెన్యూ సిబ్బంది, కళ్యాణ్ లక్ష్మి లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

## బదిలీ పై వచ్చిన విద్యుత్ శాఖ ఏడీఈ వెంకటేశ్వర్లును ఆత్మీయంగా సత్కరించిన క్రీడాకారులు, కళాకారులు చంద్రపాల్,మేజిక్ రాజా....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 11. ఇటీవల గోదావరిఖనికి బదిలీ పై వచ్చిన విద్యుత్ శాఖ ఏడీఈ వెంకటేశ్వర్లును ఇప్టా ఉపాధ్యక్షుడు కవ్వంపల్లి స్వామి, ఏపీఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేజిక్ రాజా, కోల్ ఇండియాస్థాయి క్రీడాకారులు, కళాకారులు చంద్రపాల్ శనివారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. పుష్పగుచ్ఛమందించి, శాలువాతో ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ.. కోల్ బెల్ట్ ప్రాంతవాసి అయిన వెంకటేశ్వర్లు ఎంతో సౌమ్యుడని, ఉద్యోగరీత్యా పలు ప్రాంతాలలో వివిధ హోదాలలో విధులు నిర్వహించినప్పటికి, తిరిగి మన ప్రాంతానికి బదిలీపై రావడం ఆనందదాయకమన్నారు. వారు ప్రజలకు అందించిన సేవలకు గుర్తింపుగా, ఇటీవలనే నల్ల వజ్రం పురస్కారం అందుకోవడం విశేషమన్నారు. రామగుండం ప్రాంత విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించాలని కోరారు.

## సంక్రాంతి సెలవుల్లో పాఠశాలలను నడిపితే చూస్తూ ఊరుకోం.....

### విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తే సహించేది లేదు....
### ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం.....




రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 11. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని స్థానిక భాస్కర్ రావు భవన్ లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించుకోవడం జరిగింది. ఈ యొక్క సమావేశానికి ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కల్వల శ్రీకాంత్ స్టాలిన్ అధ్యక్షత వహించగా, ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం ముఖ్యఅతిథిగా హాజరైనారు . ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ.. విద్యార్థులు తమ కుటుంబంతో ,బంధువులతో గడపడానికి సంక్రాంతి పండుగను ఆనందంగా, ఆహ్లాదకరంగా,అద్భుతంగా, జరుపుకోవాలని తెలంగాణ ప్రభుత్వం పాఠశాలలకు సంక్రాంతి పండగ సెలవులను 11 నుండి, 17 వరకు ప్రకటించడం జరిగిందని ఆయన అన్నారు. ప్రైవేట్ ,కార్పొరేట్ పాఠశాలలు ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా పండగ సెలవుల్లో కూడా ప్రత్యేక తరగతుల పేరిట పాఠశాలలను నడిపితే చూస్తూ ఊరుకోమని, అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. పాఠశాలల నిర్వాహకులు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తాం అంటూ, విద్యార్థులను బెదిరిస్తూ పాఠశాలలకు తప్పకుండా రావాలని, లేకుంటే మార్కులు వేయమని, విద్యార్థులను మానసిక ఒత్తిడికి, ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని ఆయన అన్నారు. పాఠశాలల ఉనికిని కాపాడుకోవడం కోసం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడడం సరైన విధానం కాదని ఆయన అన్నారు. ప్రత్యేక తరగతుల పేరిట ఇబ్బందులు గురి చేస్తే చూస్తూ ఊరుకోమని, విద్యార్థులకండగా ఏఐఎస్ఎఫ్ జెండా ఉంటదని, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే ఏఐఎస్ఎఫ్ ని సంప్రదించండని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్నకొండ సాయి ఆజాద్, రామగుండం నగర కార్యదర్శి ఎల్కపెల్లి సురేష్, బొజ్జపల్లి రేవంత్, గాజుల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయన అరెస్టుకు ఆధారాలిస్తే రూ.215 కోట్ల రివార్డు

### ప్రకటించిన బైడెన్ ప్రభుత్వం



వెనిజులా అధ్యక్షునిగా నికోలస్ మదురో మూడవసారి పదవీ బాధ్యతలు స్వీకరించారు. అయితే వెనిజులా ఎన్నికల్లో ఆయన ఓడిపోయారనడానికి స్పష్టమైన ఆధారాలు లభించాయి. ఈ నేపథ్యంలో మదురోను అరెస్టు చేసేందుకు తగిన అధారాలు అందించినవారికి ఇచ్చే బహుమతి మొత్తాన్ని 25 మిలియన్ డాలర్లకు(సుమారు 215 కోట్ల రూపాయలు) పెంచినట్లు బైడెన్ పరిపాలనా విభాగం ప్రకటించింది. మదురోను వెనిజులాకు అధ్యక్షునిగా అమెరికా గుర్తించలేదు. 2024, జూలై జరిగిన ఎన్నికల్లో తాను గెలిచినట్లు మదురో ఎటువంటి ఆధారాలను సమర్పించలేదు. అయితే అతని ప్రత్యర్థి ఎడ్మండో గొంజాలెజ్ అందుబాటులోవున్న ఓట్ల లెక్కింపు ఆధారాలను సమర్పించారు. ఇవి అతను అత్యధిక ఓట్లు గెలుచుకున్నారని స్పష్టం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో గొంజాలెజ్.. వెనిజులా అధ్యక్షునిగా ఎన్నికయ్యారని యునైటెడ్ స్టేట్స్ ప్రకటించింది. అలాగే మదురోను పదవి నుంచి తప్పుకోవాలని కోరింది. కాగా తాత్కాలిక రక్షిత హోదాతో యునైటెడ్ స్టేట్స్‌లో నివసిస్తున్న దాదాపు 600,000 మంది వెనిజులా వలసదారులకు మరింత రక్షణ కల్పిస్తున్నట్లు బైడెన్ పరిపాలనా విభాగం ప్రకటించింది. ఈ వలసదారులు అదనంగా మరో 18 నెలలు ఉండడానికి బైడెన్ హామీనిచ్చారు. జాతీయ భద్రతా మండలి ప్రతినిధి జాన్ కిర్బీ మీడియాతో మాట్లాడుతూ మదురో అరెస్టుకు ఆధారాలు సమర్పించినవారికి బహుమతిని పెంచే నిర్ణయం వెనుక వెనిజులా ప్రజలకు సంఘీభావం అందించడమే ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ బహుమతిని పెంచడం ద్వారా మదురోతో పాటు అతని ప్రతినిధులపై ఒత్తిడిని కొనసాగించడానికి అంతర్జాతీయ ప్రయత్నాలను మరింత పెంచామన్నారు. కాగా వెనిజులా వలసదారులకు తాత్కాలిక రక్షిత హోదా పొడిగింపును వారికి మద్దతు ఇచ్చే ప్రయత్నంగా బైడెన్ పరిపాలన ప్రతినిధి అభివర్ణించారు. 2020లో మదురోపై అమెరికాలో పలు కేసులు నమోదయ్యాయి. దశాబ్దాలుగా కొనసాగుతున్న నార్కో-టెర్రరిజం, అంతర్జాతీయ కొకైన్ అక్రమ రవాణా కుట్రలో మదురో నిందితుడు. మదురో తాజాగా ప్రమాణ స్వీకారం చేసిన కొద్ది నిమిషాలకే, అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ఎనిమిది మంది వెనిజులా అధికారులపై పలు ఆంక్షలు విధిస్తున్నట్లు ప్రకటించింది.

## సంక్రాంతికి సొంతూళ్లకు - జాతీయ రహదారిపై వాహనాల క్యూ



తెలంగాణ : సంక్రాంతి సందడితో సొంతూళ్లకు వెళ్లే ప్రయాణీకుల వాహనాలు జాతీయ రహదారులపై కిక్కిరిశాయి. హారన్‌ల మోతతో రహదారులు మారుమోగుతున్నాయి.. ట్రాఫిక్ ను కంట్రోల్ చేయడంతో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది నానాతంటాలు పడుతున్నారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై శనివారం ఉదయం రద్దీ పెరిగింది. అబ్దులాపూర్‌మెట్ ఓఆర్ఆర్ వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. అబ్దుల్లాపూర్‌మెట్ నుంచి కొత్తగూడెం వరకు వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. చౌటుప్పల్ పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాలు క్యూ కట్టాయి. సిబ్బంది 10 టోల్‌బూత్‌ల ద్వారా ఏపీకి వైపు వెళుతున్న వారిని పంపిస్తున్నారు. హైదరాబాద్ వైపు వచ్చే వారిని 6 గేట్ల ద్వారా పంపిస్తున్నారు. చౌటుప్పల్ కూడలిలో అండర్‌పాస్ నిర్మాణ పనుల వల్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. శనివారం, ఆదివారం రద్దీ మరింత పెరుగుతుందనే అంచనాలున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ మార్గాలను పోలీసులు సూచిస్తున్నారు. మరోవైపు ప్రయాణికులతో ఎంజీబీస్, జేబీఎస్, దిల్‌సుఖ్ నగర్ బస్టాండ్లు, ఎల్బీ నగర్ కూడలి రద్దీగా మారాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లాలోని కీసర టోల్‌ప్లాజా వద్ద రద్దీ నెలకొంది. దీంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. విజయవాడ వైపు వెళ్లే కార్లు, ఇతర వాహనాలతో నందిగామ వై జంక్షన్ వద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వంతెన నిర్మాణం, అనుబంధ సర్వీస్ రోడ్డు నిర్మాణం కారణంగా రద్దీ పెరిగింది.

## ఆన్‌లైన్ బెట్టింగ్‌కు యువకుడు బలి




వరంగల్ : ఆన్ లైన్ బెట్టింగ్‌కు యువకుడు బలైన ఘటన వరంగల్ జిల్లాలో జరిగింది. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో లైశెట్టి భాగ్యలక్ష్మి- కుమారస్వామిల మూడవ కొడుకు లైశెట్టి రాజు కుమార్ (26) డిగ్రీ పూర్తి చేసుకొని పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నాడు. ఈక్రమంలో ఆన్ లైన్ బెట్టింగు మోజులోపడి సుమారు 30 లక్షల రూపాయలను పోగొట్టుకున్నాడు. గత వారం రోజులుగా తనకు 4 లక్షల రూపాయలు కావాలని తండ్రిని రాజు కుమార్ వేధించాడు. అయితే యువకుడికి తండ్రి డబ్బులు ఇవ్వకపోవడంతో చాలాసార్లు ఆత్మహత్యాయత్నం చేశాడు. ఉదయం ఇంటికి తాళం వేసి తండ్రి బయటకు వెళ్లాడు. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో యువకుడు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి ఇంటికి వచ్చి చూసేసరికి కుమారుడు విగతజీవిగా కనిపించడంతో రోదించాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ



ముంబయి : లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలనే లక్ష్యంతోనే ఇండియా బ్లాక్ ఏర్పడింది. కాంగ్రెస్‌తో ప్రాంతీయ పార్టీలు కలిసి పోటీ చేసి కొంతమేర విజయం సాధించాయి. ఆ తర్వాత జరిగిన కొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదేవిధమైన పార్టీల ఉమ్మడి కృషి కొనసాగింది. అయితే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తులో భాగంగా మహా వికాస్ అఘాడీ ఘోరంగా పరాజయం పాలైంది. ఈ నేపథ్యంలో శివసేన (యుబిటి) స్థానిక ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేయాలని నిర్ణయించుకుంది. ఆ పార్టీ అధినేత ఉద్ధవ్ ఠాక్రే ఆ విధమైన సూచనలు చేశారని ఆ పార్టీ సీనియర్ నేత సంజయ్ రౌత్ శనివారం వెల్లడించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'కూటమిలో ఉమ్మడిగానే పోటీ ఉంటుంది. వ్యక్తిగతంగా ఆ పార్టీ కార్యకర్తలకు అవకాశాలు రావు. ఇది సంస్థాగత వృద్ధికి ఆటంకం కలిగిస్తుంది. అందుకే శివసేన (యుబిటి) స్థానిక సంస్థల్లో ఒంటరిగానే పోటీ చేస్తుంది. ముంబయి, థానే, నాగపూర్, ఇతర మున్సిపల్ కార్పొరేషన్‌లు, జిల్లా పరిషత్‌లు, పంచాయతీల ఎన్నికల్లో మా బలంతో పోటీ చేస్తాం' అని సంజరురౌత్ అన్నారు.

# బాధ్యత లేని బాల్యచాపల్యం



బాల్యావస్థ చిత్రమైనది. ఆ దశలో కంటిముందు కనబడేవన్నీ తన సొంతం అనుకునే మనస్తత్వం ఉంటుంది. మరో పదిరోజుల్లో అమెరికా అధ్యక్ష పీఠం ఎక్కబోతున్న డోనాల్డ్ ట్రంప్ ఈ మాదిరి సమస్యతో ఇబ్బంది పడుతున్నట్టు కనబడుతోంది. అధికారంలోకి రాకముందే ఆయన వరసబెట్టి పొరుగు దేశాలకు తాఖీదులు పంపుతున్నారు. 'మీరంతా నా దారికి రండి' అన్నదే వాటి సారాంశం. అమెరికాలో 51వ రాష్ట్రంగా స్థిరపడటానికి కెనడా సిద్ధంగా ఉండాలట. డెన్మార్క్‌లో భాగంగా ఉన్న గ్రీన్‌ల్యాండ్ ప్రాంతాన్ని ఆ దేశం వదిలేసుకోవాలట. అలాగే పనామా అధీనంలోని పనామా కాల్వపై అమెరికాకు పూర్తి హక్కున్నదట. తన అభీష్టం నెరవేరటానికి ఆ దేశాలపై టారిఫ్ మోత మోగి స్తారట. ఫలితం రాకపోతే దురాక్రమణకు సిద్ధపడతారట. సోవియెట్ యూనియన్ దురాక్రమణకు పాల్పడే అవకాశం ఉన్నదని బెదరగొట్టి 1949లో నాటో కూటమిని ఏర్పాటుచేసింది అమెరికాయే. దాని స్థానంలో వచ్చిన రష్యావల్ల కూడా ముప్పు ముంచుకురావచ్చని ఒప్పించి నాటోను కొన సాగిస్తున్నదీ అమెరికాయే. తీరా ట్రంప్ ప్రకటనల తీరు చూశాక నిజమైన ముప్పు అమెరికానుంచే ఉండొచ్చన్న భయాందోళనలు యూరప్ దేశాల్లో కలుగుతున్నాయి. ఏడెనిమిదేళ్లుగా అమెరికా 'నియమాల ఆధారిత' ప్రపంచం గురించి మాట్లాడుతోంది. చైనా ప్రాబల్యాన్ని అడ్డగించటమే లక్ష్యంగా అమెరికా వాడుకలోకి తెచ్చిన ఇండో-పసిఫిక్ వ్యూహానికి ప్రాతిపదిక 'నియమాల ఆధా రిత' ప్రపంచమే. ట్రంప్ ప్రకటనలకూ, ఈ వ్యూహానికీ పూర్తిగా చుక్కెదురు. అమలులో ఉన్న నియ మాలను ధిక్కరించి, అంతర్జాతీయ న్యాయానికి భిన్నంగా ప్రవర్తించి ఏ దేశాన్నయినా ఆక్రమించు కోవాలనుకునే మనస్తత్వం దేనికి దారితీస్తుంది? అందుకే యూరప్ దేశాలన్నీ ట్రంప్ ప్రకటనపై విరుచుకు పడుతున్నాయి. సభ్యదేశాల్లో ఎవరిపై దాడి జరిగినా మిగిలిన దేశాలన్నీ అండగా నిలవాలన్నది నాటో నియమం. దానికి అనుగుణంగానే జర్మనీ, ఫ్రాన్స్ మొదలు అన్ని దేశాలూ ట్రంప్ తీరును ఖండిస్తున్నాయి. ఉక్రెయిన్ దురాక్రమణకు పాల్పడిన రష్యాను ఖండిస్తూ, తైవాన్‌ను సొంతం చేసుకోవాలనుకునే చైనాను హెచ్చరిస్తూ వస్తున్న అమెరికా ట్రంప్ ఏలుబడి మొదలయ్యాక తానే దురాక్రమణదారుగా మారుతుందా అన్నది చెప్పలేం. పూర్వాశ్రమంలో రిపబ్లికన్ పార్టీకే చెందిన నిక్సన్ అమెరికా అధ్యక్షుడిగా ఇలాంటి బెదిరింపులకే పాల్పడేవారు. తానొక ప్రమాదకారినన్న భావన కలిగిస్తే చాలు... ప్రపంచమంతా పాదాక్రాంతమవుతుందన్న భ్రమ ఆయనకు ఉండేది. దాన్ని 'మ్యాడ్‌మ్యాన్ థియరీ'గా పిలిచేవారు. చివరకు ఆయన హయాంలోనే ఎంతో అప్రదిష్టపాలై ఉత్తర వియత్నాం నుంచి అమెరికా సైనికులు వైదొల గాల్సి వచ్చింది. ట్రంప్ మాటలు 'మ్యాడ్‌మ్యాన్ థియరీ'వంటివేనా... నిజంగా ప్రమాదకరమైనవా అనే విచికిత్సలో పడ్డాయి యూరప్ దేశాలు. దౌత్యరంగంలో ఎవరైనా సరే... మరో దేశాధినేత వ్యక్తిగతంగా కలిసినప్పుడు తమకేం చెప్పారన్నది కాక, వారి బహిరంగ ప్రకటనలనూ, వారి ఆచరణనూ పరిగణనలోకి తీసుకుంటారు. తొలి ఏలుబడిలో సైతం ట్రంప్ ఇలాంటి హెచ్చరికలు చాలా చేసేవారు. ఉత్తర కొరియాపై నిప్పుల వాన కురిపించబోతున్నట్టు ప్రకటనలు చేయటం, చివరకు ఆ దేశానికి అతిథిగా వెళ్లి ఒప్పందం కుదుర్చుకురావటం అందరూ చూశారు. చైనా పైనా అదే తరహాలో చిందులు తొక్కేవారు. కానీ ఎప్పుడూ దాని జోలికిపోలేదు. అయితే ఇరాన్ విషయంలో అలా కాదు. ఆ దేశ అగ్రనేతల్లో ఒకరైన కాసిం సొలేమనిని హత్య చేయించారు. వేరే దేశాల నేతలపై దాడులకు పాల్పడటం, దాన్ని అధికారికంగా ప్రకటించటం అసాధారణం. కనుకనే ట్రంప్ రెండో ఏలుబడిపై అందరిలోనూ ఆందోళన నెలకొన్నది. విస్తరణవాద చాపల్యం అమెరికాకు మొదటినుంచీ ఉన్నదే. కానీ అదంతా మృదువైన భాష వెనక నడిచేది. వేరే దేశాల్లో పాలకుల్ని మార్చకుండానే తన పెత్తనాన్ని సుస్థిరం చేసుకునేది. నేరుగా బెదిరింపులకు దిగటం ట్రంప్ ప్రవేశపెట్టిన కొత్త ధోరణి. ఏటా కెనడా రక్షణకు రెండువేల కోట్ల డాలర్లు వెచ్చిస్తున్నామని, అందువల్ల ఒరిగేదేమీ లేదన్నది ఆయన అభిప్రాయం. 51వ రాష్ట్రంగా కలుపుకొంటే అదంతా ఆదా అవుతుందని ట్రంప్ అంటున్నారు. కెనడా వాదన భిన్నంగా ఉంది. అమెరికా-కెనడా సంబంధాల వల్ల ఇరు దేశాలూ బాగుపడుతున్నాయని ఆ దేశం చెబుతోంది. తమనుంచి అత్యుత్తమ ప్రమాణాలు కలిగిన ఇంధనం మార్కెట్ ధరకన్నా తక్కువకు అమెరికాపొందుతున్నదని, వేలకోట్ల డాలర్ల విలువైన అమెరికా సరుకులు కెనడాలో అమ్ముడవుతున్నాయని, అమెరికా చేసే యుద్ధాలకు కోట్ల డాలర్ల ధనం వెచ్చిస్తున్నామని కెనడా విపక్ష నేత పియే పొలియేరా గుర్తుచేశారు. దండిగా ఖనిజ వనరులున్న గ్రీన్‌ల్యాండ్‌పై ట్రంప్ కన్నుపడింది. పద్దెనిమిదేళ్ల ట్రంప్ కుమారుడు ఆ ప్రాంతానికెళ్లి అది తమ సొంత జాగీరన్న అర్థం వచ్చేలా ప్రకటించాడు. నిజానికి గ్రీన్‌ల్యాండ్ డెన్మార్క్ అధీనంలో కూడా లేదు. 57,000 మంది నివసించే ఆ ప్రాంతానికి స్వయంప్రతిపత్తి ఉంది. కేవలం సైనిక, ఆర్థిక వ్యవహారాలు మాత్రమే డెన్మార్క్ చూస్తుంది. పనామా కాల్వపై హక్కు వదులుకోవటానికి పనామా దేశం కూడా సిద్ధంగా లేదు. ట్రంప్ ఒక తేనెతుట్టె కదిల్చి తమాషా చూడదల్చుకున్నారా... నిజంగానే దురాక్రమణకు సిద్ధపడతారా అన్నది మున్ముందు తెలుతుంది. దురాక్రమణకు సిద్ధపడితే ఇప్పుడు పుతిన్‌కు ఉక్రెయిన్‌లో ఎదురవుతున్న పరాభవమే అమెరికాకు తప్పకపోవచ్చు. అంతకన్నా కీలకమైనదేమంటే... అమెరికా విశ్వసనీయతతో పాటు మిత్రులనూ కోల్పోతుంది. ఏకాకిగా మారుతుంది.

# 10 వేల ఇళ్లు బుగ్గి

### లాస్ ఏంజెలెస్ కార్చిచ్చులో పదికి చేరిన మృతుల సంఖ్య

### రూ.12.92 లక్షల కోట్ల మేర ఆస్తి నష్టం



లాస్ ఏంజెలెస్: కార్చిచ్చుల ధాటికి అమెరికాలోని లాస్ ఏంజెలెస్ నగరం అగ్ని కీలలకు ఆహూతవుతోంది. ఏకంగా 10 వేల ఇళ్లు బూడిద కుప్పలుగా మారిపోయాయి. మృతుల సంఖ్య శుక్రవారం నాటికి పదికి చేరుకుంది. ఈ సంఖ్య మరింత పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. కేవలం పసిఫిక్ పాలిసేడ్స్ ప్రాంతంలోనే 5 వేల నివాసాలు ధ్వంసమయ్యాయి. లాస్ ఏంజెలెస్ చరిత్రలో ఈ స్థాయిలో కార్చిచ్చులు రగలడం ఇదే మొదటిసారి. కోస్తా తీర ప్రాంతంలో 70 చదరపు కిలోమీటర్ల మేర భూభాగం మంటల్లో చిక్కుకుంది. వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలంటూ స్థానిక కాలమానం ప్రకారం గురువారం నాటికి 1.80 లక్షల మందికి ఆదేశాలు అందాయి. కలాబాసాస్, శాంటా మోనికా, వెస్ట్ హిల్స్ తదితర ప్రాంతాలకు మంటలు వ్యాపిస్తున్నాయి. హాలీవుడ్ నటులు మార్క్ హమిల్, మాండీ మూర్, పారిస్ హిల్టన్ తదితరులు ఇప్పటికే లాస్ ఏంజెలెస్ విడిచి వెళ్లిపోయారు. లాస్ ఏంజెలెస్ కౌంటీలో మొత్తం 117 చదరపు కిలోమీటర్ల మేర భూభాగంలో మంటలు వ్యాపించాయి. ఇది శాన్ ఫ్రాన్సిస్కో నగర విస్తీర్ణంతో సమానం. ఇక్కడ ఎవరైనా అణుబాంబు ప్రయోగించారా? అనే అనుమానం కలుగుతోందని కౌంటీ సీఈఓ రాబర్ట్ లూనా చెప్పారు. కార్చిచ్చును అదుపు చేయడానికి 7,500 మందికిపైగా అగ్నిమాపక సిబ్బంది, అధికారులు శ్రమిస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి అగ్నిమాపక సిబ్బందిని రప్పించారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి తగినన్ని నిధులు, వనరులు సమకూర్చాలని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్చిచ్చు కారణంగా 150 బిలియన్ డాలర్ల(రూ.12.92 లక్షల కోట్లు) మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు ఓ ప్రైవేట్ సంస్థ అంచనా వేసింది. ప్రభుత్వ అధికారిక గణాంకాలు ఇంకా బహిర్గతం కాలేదు.

#### రగిలిన మరో కార్చిచ్చు

లాస్ ఏంజెలెస్ సమీపంలో తాజాగా మరో కార్చిచ్చు మొదలైంది. వెంచురా కైంటీ సమీపంలోని శాన్ ఫెర్నాండో వ్యాలీలో మంటలు ప్రారంభమయ్యాయని స్థానిక అధికారులు చెప్పారు. కార్చిచ్చు ఇతర ప్రాంతాలకు వ్యాప్తి చెందకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇక్కడ బలమైన ఈదురు గాలులు వీస్తుండడంలో మంటలు వేగంగా వ్యాప్తి చెందుతున్నాయని, అరికట్టడం కష్టంగా మారిందని అంటున్నారు. ఇదిలా ఉండగా, కార్చిచ్చు బాధితులను ఆదుకోవడానికి చాలామంది ముందుకొస్తున్నారు. 'ఫండ్ ఆఫ్ సపోర్ట్'కు మిలియన్ డాలర్లు ఇవ్వనున్నట్లు హాలీవుడ్ నటి జేమీ లీ కర్టీస్ చెప్పారు.

#### దక్షిణాదిన వణికిస్తున్న మంచు తుపాను

లాస్ ఏంజెలెస్‌లో కార్చిచ్చు ఇళ్లను దహనం చేస్తుండగా, అమెరికా దక్షిణాది రాష్ట్రాలైన టెక్సాస్, ఒక్లహోమాలో మంచు తుపాను వణికిస్తోంది. రోడ్లపై మంచు పేరుకుపోతుండడంతో వాహనాలు రాకపోకలు నిలిచిపోతున్నాయి. సాధారణ జనజీవనం స్తంభిస్తోంది. స్థానిక గవర్నర్లు అత్యవసర పరిస్థితి ప్రకటించారు. పాఠశాలలు మూసివేశారు. చల్లటి గాలులు బెంబేలెత్తిస్తున్నాయి. అర్కన్సాస్, టెక్సాస్, జార్జియా, టెన్నెస్సీ, దక్షిణ కరోలినా వంటి రాష్ట్రాల్లోనూ అధికారులు ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లూసియానా, మిసిసిపీ, అలబామా రాష్ట్రాల్లో మంచు తుపానుకు తోడు వర్షాలు కురుస్తున్నాయి. అమెరికాలో గురువారం 4,500కుపైగా విమానాలు ఆలస్యంగా నడిచాయి. మరో 2 వేల విమానాలు రద్దయ్యాయి.

# గవర్నర్లు-సమాఖ్య వ్యవస్థ



కలిసుండే దేశంలో ఏ రాష్ట్ర ప్రత్యేకత ఆ రాష్ట్రానిదే. మన రాష్ట్రానికొస్తే 'జయజయహే తెలంగాణ' మన రాష్ట్రగీతం. అలాగే తమిళ ప్రభుత్వ కార్యక్రమలన్నింటినీ తమిళ్‌తారు వాజ్తు (తమిళ తల్లికి ఆహ్వానం)తో ఆరంభించి, జాతీయ గీతాలాపనతో ముగించడం 1976 నంచి వస్తున్న సంప్రదాయం. ఈ విషయం ముందుగానే ప్రభుత్వం చెప్పినప్పటికీ, దాన్ని అంగీక రించకపోగా 'ద్రావిడ నాడు' భావనపై అభ్యంతరాలు చెబుతూ వివాదాన్ని లేవనెత్తడం సమాఖ్య భావనకు తూట్లు పొడవడమే తప్ప మరొకటి కాదు. రాష్ట్రాల యూని

తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి తీరు మారలేదు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి రాగద్వేషాలకు అతీతంగా పనిచేయాల్సింది పోయి ఒక సంఘ్ కార్యకర్తలా వ్యవహరించడం తీవ్ర అభ్యంతరకరం. తమిళనాడు ప్రభుత్వంతో నిత్యం విభేదిస్తూ వార్తల్లో నిలిచే వివాదాస్పద గవర్నర్ కూడా ఈయనే. చట్టాల అమలుకు సంబంధించిన అంశాల నుంచి సంస్కృతుల పద్ధతుల వరకు గవర్నర్ దాడిచేస్తుంటే రాష్ట్రపతి కలగ జేసుకోకపోవడం కడు విచిత్రం! నాలుగు రోజుల కిందట తమిళనాడులో ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాల నుంచి ఆర్ఎన్ రవి వాకౌట్ చేశాడు. శాసనసభ నుంచి గవర్నర్ వాకౌట్ చేయడం దేశచరిత్రలో, అందులో ఆయనే కావడం ఇది మూడోసారి. అధికారిక ప్రసంగ ప్రారంభం సందర్భంగా తన అభ్యర్థన మేరకు జాతీయగీతాన్ని ప్లే చేయలేదని ఆయన వాదన. దీంతో ప్రసంగం ఇవ్వకుండానే వెనుదిరిగాడు. ఇది గౌరవమైన స్థానంలో ఉన్న వారు చేయాల్సిన పనికాదు. భిన్నత్వంలో ఏకత్వంగా

యన్ అయిన భారత దేశంలో గవర్నర్లు రాజ్యాంగబద్ధంగా నడుచుకోవడమనేది హుందాతనం. ప్రసంగంలో స్ఫూర్తినిచ్చే అంశాలు, ప్రభుత్వ కార్యక్రమాలు, అమలు చేస్తున్న పథకాలపై వివరించడమనేది ఎక్కడైనా జరిగేదే. కానీ ఆర్ఎన్ రవి అందుకు భిన్నం. రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన స్థానంలో ఉండి 'ఇది యురోపియన్ సిద్ధాంతం.భారతదేశంలో దీనికి చోటు లేదు' అని వ్యాఖ్యానించడం విషాదకరం. డీఎంకె ప్రభుత్వం కొలువుదీరిన దాదాపు ఈ రెండేండ్ల కాలంలో ప్రతి అసెంబ్లీ సమావేశంలోనూ ఏదో ఒక వివాదంతో వాకౌట్ చేయడం పరిపాటిగా మారింది. దేశంలో సాంఘిక అసమానతలు రూపుమాపేందుకు పోరాడిన విప్లవ సంఘసంస్కర్త పెరియార్ ఇవి రామసామి నాయకర్, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్, కామరాజ్, అన్నాదురై, కరుణానిధి పేర్లను కూడా చదవడానికి కూడా నిరాకరించాడీ గవర్నర్. ఎందుకీ విద్వేష అసూయ? ఎవరిపైనా ఇంతటి అక్కసు? జాతీయగీతాన్ని అవమానించారని గగ్గోలుపెట్టిన గవర్నర్ మరి, అంబేద్కర్, పెరియార్ లను అవమానించినట్టు కాదా? రాజ్యాంగం కల్పించిన హక్కుతోనే కదా గవర్నర్ పదవిని చేపట్టింది. ఏకంగా రాజ్యాంగ నిర్మాత పేరునే ఉచ్ఛరించడానికి ఇష్టపడని వ్యక్తి నిజంగా ఆ పదవికి అర్హుడేనా? ఇలాంటి సంకుచిత, మతతత్వ భావాలు గల వ్యక్తులను ఎలా చూడాలి? ఏమని సంభోదించాలి? అందుకే ఆర్ఎన్ రవి చర్యల్ని ముఖ్యమంత్రి స్టాలిన్ 'పిల్లచేష్టలు'గా అభివర్ణించారు. వెంటనే 'రీకాల్' చేయాలని డీఎంకె ఎంపీ కనిమొళితో సహా ఇతర నేతలంతా కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఒక్క తమిళనాడే కాదు, కేరళ, పంజాబ్, పశ్చిమబెంగాల్, కర్నాటక సహా బీజేపీయేతర రాష్ట్రాల్లో కేంద్రంచే నియమించబడిన గవర్నర్లు ప్రభుత్వాలతో కయ్యానికి దిగడం, అసెంబ్లీలు ఆమోదించిన బిల్లుల్ని వెనక్కి పంపించడం, తాత్సారం చేయడం, పాలనను బాహాటంగానే విమర్శించడం కొంతకాలంగా జరుగుతున్న తంతు. అందుకే రాజ్‌భవన్‌లు రాజకీయ కేంద్రాలవుతున్నా యని వస్తున్న విమర్శల్లో అవాస్తవమేమీలేదు. మొన్నటివరకు తెలంగాణలో కూడా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గవర్నర్ తమిళిసై కూడా సభలు, సమావేశాల్లో బహిరంగంగానే కేసీఆర్ ప్రభుత్వాన్ని విమర్శిం చారు. అంతేకాదు, ఏకగ్రీవంగా ఆమోదించిన ఎమ్మెల్సీ పేర్లను కూడా వెనక్కి పంపారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే బిల్లుపైనా అభ్యంతరాలు తెలిపారు. వ్యక్తిగతంగా ప్రాథమిక హక్కుల్లో ఎవరు ఎలాంటి అభిప్రాయాలనైనా వెల్లడించవచ్చు. ఇది కూడా రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛ. అంతమాత్రాన రాజ్యాంగబద్ధమైన హోదాలో ఉన్నవారు దాన్ని విస్మరించడం అత్యంత బాధాకరం. నూతన విద్యావిధానంలో భాగంగా ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ముసాయిదా-2025 ప్రతిపాదనల్లో కూడా గవర్నర్లకు అధికారాలనిచ్చే విధానాల్ని చేర్చారు. ఇప్పటికే రాష్ట్రాల్లో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ల నియామకాల్లో గవర్నర్లు అడ్డుతగులుతున్నారు. ఇప్పుడు దీన్ని విద్యావంతులు ప్రతిఒక్కరూ వ్యతిరేకించాలి. అలాగే రాష్ట్ర మంత్రిమండలి సూచనలు,సలహాల మేరకే గవర్నర్ వ్యవహరించాలని 1974లోనే ఏడుగురు సభ్యులతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం తేల్చిచెప్పింది. దానికి అనుగుణంగా గవర్నర్లు నడవాలే కానీ రాజకీయ పార్టీల విధానాలు అమలు చేసే పరిస్థితికి రాకూడదు. అలా వ్యవహరిస్తే గనుక అది రాజ్యాంగ విరుద్ధం.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com